## మొలకలచెరువు తహసిల్దార్ కార్యాలయాన్ని తనిఖీ

మొలకలచెరువు జనవరి 24 ప్రభాతవార్త



అన్నమయ్య జిల్లా, మొలకలచెరువు తహసిల్దార్ కార్యాలయాన్ని జిల్లా జాయింట్ కలెక్టర్ శివ నారాయణ శర్మ తనిఖీ చేశారు. శనివారం మొలకలచెరువు తహసిల్దార్ కార్యాలయాన్ని జిల్లా జాయింట్ కలెక్టర్ తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు. అనంతరం సిబ్బందికి పలు సూచనలు సలహాలు ఇచ్చారు. ప్రజలకు అందుబాటులో ఉండే మెరుగైన సేవలు అందించాలని సూచించారు. ప్రజల పట్ల నిరక్ష్యంగా వ్యవహరిస్తే చర్యలు తప్పవని సూచించారు. మండలంలోని అధికారులు సచివాలయం సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉండి ఎప్పటికప్పుడు సమస్యలు పరిష్కరించాలన్నారు. అనంతరం స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని పరిశీలించారు. జేసీ వచ్చిన విషయాన్ని తెలుసుకున్న మండల టిడిపి కన్వీనర్ పాలగిరి సిద్ధ నాయకులు జెసిని సన్మానించారు. చేసి వెంట ఎంపీడీవో హరినారాయణ, అధికారులు, టిడిపి నాయకులు ఉన్నారు.


వైఎస్ఆర్
# కడప-అన్నమయ్య
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
ఆదివారం 25 జనవరి 2026


## బాల్య వివాహాలు చట్టరీత్యా నేరం

సిద్ధవటం, జనవరి 24 ప్రభాతవార్త:




ఆడపిల్లలు, ఉన్నత విద్యను, పొందితేనే, హక్కులు సాధించవచ్చు అని ఐసిడిఎస్ సూపర్వైజర్ వరలక్ష్మి తెలిపారు మండల కేంద్రమైన సిద్ధవటంలో శనివారం జాతీయ బాలికల దినోత్సవం సందర్భంగా విద్యార్థులచే ర్యాలీ నిర్వహించారు ఈ సందర్భంగా అంగన్వాడి సూపర్వైజర్ వరలక్ష్మి మాట్లాడుతూ జాతీయ బాలికల దినోత్సవం సందర్భంగా ఆడపిల్లల హక్కుల గురించి, చైతన్యం కల్పించేందుకు ర్యాలీ నిర్వహించామని బాలికలకు 18 సం, పూర్తి అయ్యాక వివాహం చేయాలని చిన్న వయసులో ఆడపిల్లలకు వివాహం చేస్తే చట్టరీత్యా నేరమని, వారి హక్కుల కొరకై, చైతన్యం కల్పించేందుకు ర్యాలీ నిర్వహించామన్నారు ఈ కార్యక్రమంలో ఏవో, సోమశేఖర్, ఉపాధి హామీ ఏపీవో నరసింహులు, డిప్యూటీ ఎంపీడీవో, రవీంద్ర వర్మ అంగన్వాడి సూపర్వైజర్, వరలక్ష్మి, జిల్లా పరిషత్ హై స్కూల్ ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# స్వచ్ఛ జిల్లాగా మార్చేందుకు ప్రతి పౌరుడు కృషిచేయాలి



స్వచ్ఛ రధాన్ని ప్రారంభిస్తున్న జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి, జగన్మోహన్ రాజు



కూచివారిపల్లె ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతున్న కలెక్టర్

రాజంపేట, జనవరి 24 ప్రభాతవార్త

స్వచ్ఛ పల్లె, స్వచ్ఛ పట్టణం , స్వచ్ఛ జిల్లాగా మారాలంటే పరిశుభ్రత పట్ల ప్రతి పౌరుడూ సామాజిక బాధ్యతగా భావించాలి. స్వచ్ఛ జిల్లాగా మార్చేందుకు ప్రతి పౌరుడు కృషిచేయాలని జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి పిలుపునిచ్చారు. జిల్లాలో మొదటి స్వచ్ఛ రధాన్ని జిల్లా కలెక్టర్ రాజపేట మండలం కూచివారిపల్లెలో రాజంపేట టిడిపి అసెంబ్లీ ఇన్చార్జ్ జగన్మోహన్‌తో కలిసి శనివారం ప్రారంభించారు. గ్రామంలో పర్యటించారు. చెత్త నుండి సంపద కేంద్రాన్ని పరిశీలించారు. ప్రతి ఊరు పరిశుద్ధంగా ఉండాలంటే గ్రామ ప్రజలే ముఖ్యమని ,ప్రజల భాగస్వామ్యంతోనే ఎంత పెద్ద పథకమైనా సఫలం అవుతుందని కలెక్టర్ పేర్కొన్నారు. స్వర్ణాంధ్ర,స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్ సాధనలో భాగంగా వైఎస్ఆర్ కడప జిల్లాను కాలుష్య రహిత స్వచ్ఛ జిల్లాగా తీర్చి దిద్దేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. ఈ సందర్భంగా ప్రజల చేత స్వచ్ఛ దివస్ ప్రతిజ్ఞ చేయించారు. అందరం జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్, స్వర్ణాంధ్ర ప్రదేశ్ సాధనలో భాగంగా జిల్లాలో మనం కూడా స్వచ్ఛత వైపు ఒక ముందడుగు వేశామన్నారు. జిల్లాలోనే మొట్టమొదటి స్వచ్ఛ రథాన్ని కూచివారిపల్లెలో ప్రారంభించుకోవడం హర్షణీయం అన్నారు. జిల్లా లో వినూత్నంగాప్రారంభించిన ఈ స్వచ్ఛరథం ద్వారా ప్రతి రోజు ప్రతి ఇంటి నుండి తేడీ, పొడి వ్యర్థాలను వేర్వేరుగా సేకరించడం తోపాటు వ్యర్థాలను సేకరించినందుకు ప్రతిఫలంగా ప్రజలకు అవసరమైన విలువ ఆధారిత నిత్యవసర వస్తువులను కూడా అందివ్వడం జరుగుతోందన్నారు. ఒక విధంగా ఈ విధానం చెత్త నుండి ఆదాయాన్ని గడించడమే అని చెప్పవచ్చునన్నారు. ఈ విధానం ద్వారా గ్రామాలు, పట్టణాలలో వ్యర్థాలను కూడా వృధా చేయకుండా, ఎక్కడ పడితే అక్కడ పారవేయకుండా ఒక క్రమ పద్ధతిలో తడి, పొడి వ్యర్థాలను వేరు చేసే బాధ్యత కూడా పెరుగుతుందన్నారు. వ్యర్థాలను స్వచ్ఛ రథాల్లో అప్పగించడం వారికి అవసరమైన నిత్యావసర వస్తువులను తీసుకోవడం అనేది ఒక రీ సైక్లింగ్ పద్దతిగా అలవడుతుందన్నారు. ఇలాంటి స్వచ్ఛ రథాలను జిల్లా వ్యాప్తంగా అమలు చేస్తే.. ప్రతి ఒక్కరూ స్వచ్ఛత వైపు బాధ్యతగా అడుగుస్తారని తెలిపారు. అంతేకాకుండా ప్రభుత్వం ప్రజారోగ్య పరిరక్షణ కోసం అవలంభిస్తున్న చక్కటి పారిశుధ్య విధానాలను ప్రతి పౌరుడు సామాజిక బాధ్యత గా భావించి స్వచ్ఛ గ్రామాలు, స్వచ్ఛ పట్టణాలను తీర్చి దిద్దడంలో భాగస్వామ్యం కావాలని జిల్లా కలెక్టర్ ప్రజలకు పిలుపునిచ్చారు. ఎవరి గ్రామాన్ని వారు ఆదర్శంగా తీసుకునే స్థాయికి పంచాయతీ ప్రజలే తీసుకెళ్లాలన్నారు.ప్రతినెలా మూడవ శనివారాన్ని స్వర్ణ ఆంధ్ర, స్వచ్ఛ ఆంధ్ర పాటించి ఆరోగ్య వంతమైన సమాజాన్ని నిర్మిద్దామని పిలుపునిచ్చారు. అధికారులు కూడా ప్రతి నెలా స్వచ్ఛ దివస్ కార్యక్రమాల్లో భాగంగా జిల్లా అంతటా పరిశుభ్రత కార్యక్రమాలను పటిష్టంగా నిర్వహించాలని, తడి పొడి చెత్తలపై ప్రజల్లో అవగాహన పెంచాలని సూచించారు. టిడిపి అసెంబ్లీహిల్స్ జగన్మోహన్రాజు మాట్లాడుతూ పరిశుభ్రతే దైవత్వం,స్వచ్ఛత ప్రతి పౌరుడి బాధ్యత అని అన్నారు. స్వచ్ఛాంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా ఎన్డీఏ కూటమి ప్రభుత్వం వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందని పేర్కొన్నారు. అంతేకాకుండా స్వచ్ఛ రథం వాహనాల ద్వారా పాత ప్లాస్టిక్ డబ్బాలు,ప్లాస్టిక్ కవర్లు,అదేవిధంగా ఐరన్ స్టీల్ వంటి 29 రకాల వస్తువులను ప్రజలనుంచి సేకరించి,వాటికి బదులుగా ప్రజానీకానికి ఉపయోగకరంగా ఉండే కొబ్బరి నూనె,గోధుమ పిండి,సర్ఫ్,పలు రకాల నిత్యావసర వస్తువులను అందజేస్తామని చమర్తి జగన్ మోహన్ రాజు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాజంపేట సబ్ కలెక్టర్ భావన ,జెడ్పి సీఈఓ ఓబులమ్మ, మార్కెట్ కమిటీ చైర్మన్ గన్నే సుబ్బనరసయ్య నాయుడు,స్థానిక పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

## స్వచ్ఛాంధ్రలో ప్రజలందరూ భాగస్వామ్యం కావాలి

### కలెక్టర్ నిశాంత్‌కుమార్, ఎమ్మెల్యే షాజహాన్‌బాషాలు

మదనపల్లె, జనవరి 24 ప్రభాతవార్త :



రథాన్ని ప్రారంభిస్తున్న కలెక్టర్, ఎమ్మెల్యేలు

స్వచ్ఛాంధ్ర, స్వర్ణాంధ్రలో ప్రజలందరూ మంచి స్ఫూర్తితో భాగస్వామ్యులు కావాలని జిల్లా కలెక్టర్ నిశాంత్‌కుమార్, ఎమ్మెల్యే షాజహాన్‌బాషాలు పిలుపునిచ్చారు. శనివారం నియోజకవర్గంలోని తట్టివారిపల్లె వద్ద నిర్వహించిన స్వచ్ఛాంధ్ర, స్వర్ణాంధ్ర కార్యక్రమంలో జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యే షాజహాన్‌బాషాలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు చేతుల మీదుగా నగరిలో ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగిందన్నారు. ఈ నేపథ్యంలో స్వచ్ఛరథాన్ని అధికారికంగా ప్రారంభించామన్నారు. స్వచ్ఛరథం ద్వారా ప్రతి ఇంటివద్ద ఉన్న పనికిరాని గృహవ్యర్థాలు, పాత ప్లాస్టిక్ వస్తువులు, పాత నోటుబుక్కులు, తదితరాలను సేకరించడం జరుగుతుందన్నారు. సేకరించిన వ్యర్థాలను స్క్రాప్ డీలర్లకు అందజేసి రీసైక్లినింగ్‌కు వినియోగించనున్నట్లు తెలిపారు. ఇంటినుంచి సేకరించిన వ్యర్థాలకు ముందుగానే నిర్ణయించిన రేట్ ప్రకారం సమాన విలువ గల నిత్యవసర వస్తువులు, కూరగాయలు ప్రజలకు అందించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమం విజయవంతమైతే జిల్లా వ్యాప్తంగా మరిన్ని స్వచ్ఛ రథాలను ప్రవేశపెట్టి చెత్తసేకరణకు చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. అనంతరం ఎమ్మెల్యే షాజహాన్‌బాషా మాట్లాడుతూ ఒక్క కిలో వ్యర్థాలకు రూ.20ల విలువ గల వస్తువులు అందించడం ద్వారా చెత్తను భారం కాకుండా ఒక వనరులా ప్రజలు చూడగలుగుతారన్నారు. ఈ విధానం ద్వారా రీసైక్లింగ్‌కు ప్రోత్సాహం లభించడంతో పాటు గ్రామాలన్నీ పరిశుభ్రంగా మారుతాయన్నారు. శుభ్రత అనేది ప్రభుత్వ భాధ్యత మాత్రమే కాదని ప్రతి ఒక్కరిది అన్నారు.

## రాయచోటిలో విషాదం...

రాయచోటి జనవరి 24 ప్రభాతవార్త

స్పెషాలిటీ ఆసుపత్రిలో ఆపరేషన్ వికటించి తల్లిబిడ్డ మృతి చెందారానే విషయం విధితమే దీనితో రాయచోట్లో విషాదం అలముకుంది. వివరాల్లోకెళ్తే : పెద్దమండెం మండలం చింతమానివారిపల్లి కు చెందిన ఈశ్వరమ్మ 30,అనే మహిళ ప్రసవ నొప్పులు రావడంతో రాయచోటిలోని స్పెషాలిటీ ఆసుపత్రిలో చేరింది. ఈశ్వరమ్మను పరీక్షించిన వైద్యులు ఆమెకు ఆపరేషన్ చేశారు. ఈ క్రమంలో ఆపరేషన్ చేసే సమయంలో బిడ్డ మృతి చెందగా మరికాసేపటికి తల్లి మృతి చెందిందని మృతురాలు బంధువులు ఆరోపించారు. ఈ విషయాన్ని ఆస్పత్రి యాజమాన్యం గోప్యంగా ఉంచి స్కానింగ్ పేరుతో నాటకీయ పక్కీలో హడావుడి చేసి హుటాహుటిన తిరుపతి కి రెఫర్ చేశారంటూ మృతురాలి కుటుంబ సభ్యులు లబోదిబో మన్నారు. ఇప్పటికే మృతురాలికి ముగ్గురు ఆడబిడ్డలు ఉన్నారని తమకు న్యాయం చేయాలని సంబంధిత అధికారులను కుటుంబ సభ్యులు కోరుతున్నారు.

## పనులు సకాలంలో పూర్తి చేయాలి

కడప కార్పొరేషన్ జనవరి 24 ప్రభాతవార్త:



కడప కార్పొరేషన్ మేయర్ చాంబర్ లో శనివారం కడప నగర మేయర్ పాక సురేష్ కుమార్ సమీక్షా నిర్వహించారు. ఎస్ ఈ చెన్నకేశవరెడ్డి, ఈఈ అన్నా రెడ్డి విజయ్ కుమార్ రెడ్డి ల ఆధ్వర్యం లో అమృత్ స్కీమ్స్, ఆన్ గోయింగ్ వర్క్స్, వాటర్ సప్లై హెడ్ వాటర్ ట్యాంక్స్ , స్మార్ట్ వాటర్ డ్రైనేజ్ , లిక్విడ్ వేస్ట్ మేనేజ్మెంట్, ఎన్సిఏపి,15 ఫైనాన్స్ ప్రపోజల్స్ అంశాలపైన సమీక్షించారు. అమృత్ 1.0, 2.0 లకు సంబంధించిన పనుల వివరాలను కడప మేయర్ పాకా సురేష్ కుమార్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. అమృత్ 1.0 కు సంబంధించి జీపీఆర్ సంస్థకు రూ.43 కోట్లతో, మెగా ఇంజనీరింగ్ ప్రాజెక్ట్ కు రూ.58 కోట్ల పనులు 2022 నుండి 2024 వరకు పనులు చేపట్టినట్టు అధికారులు తెలిపారు. మెగా ఇంజనీరింగ్ ప్రాజెక్ట్ 90శాతం పనులు చేశారు. దీనిలో సోర్స్ ఇంప్రూమెంట్ పనులు ఇంకా పెండింగ్ లో ఉన్నాయని వాటిని వెంటనే పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. అలాగే జీపీఆర్ కంపెనీ 30 శాతం పనులు మాత్రమే పూర్తి అయ్యాయిని అధికారులు తెలిపారు. 3 నోటీసులు ఇచ్చిన క్రిమినల్ కేసు నమోదు చేసిన తర్వాత కూడా వాళ్ళు పనులు చెప్పకుండా ఉన్నారు. కనుక ఈ ఎన్ సి కి లెటర్ వ్రాసి 60సి కింద నోటీస్ ఇవ్వాలని మిగిలిన పనులు లకు టెండర్లు పిలవాలని అధికారులను ఆదేశించారు. ఎన్ సి పి గ్రాంట్ కు సంబంధిచిన పూర్తయిన పనులు, పెండింగ్ పనులపై అధికారులను ఆరా తీశారు. దాదాపుగా రూ.25 కోట్లకు పైగా పనులకు టెండర్లు పిలిచి దాదాపుగా 60 శాతం పనులు పూర్తి చేశారనీ, మిగిలనివి కొన్ని అగ్రిమెంట్ స్టేజిలో, కొన్ని టెండర్ స్టేజిలో ఉన్నాయని అధికారులు తెలిపారు. వెంటనే గ్రాంట్ పనులను పూర్తి చేయాలని, లేనియెడల నోటీసులు జారీ చేయాలని మేయర్ సురేష్ అధికారులను ఆదేశించారు. 15 ఫైనాన్స్ పనుల పురోగతి పరిశీలించి పనులు వేగమంతం చేయాలని సూచించారు. పనులు మొదలు పెట్టని వారికి నోటీసులు జారీ చేయాలని సూచించారు. పనులు నాణ్యత విషయంలో నిరక్ష్యంగా వ్యవహరిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ సమావేశంలో డి ఈ ఈ లు మణి గోపాల్ రెడ్డి, బాల మల్లేశుడు, దిల్షాద్, కిరణ్ కుమార్, సుధాకర్ నాయక్, కృష్ణ కుమార్, ఏ ఈ లు ప్రశాంత్ రెడ్డి, నాగార్జున, ప్రతాప్ రెడ్డి, అంజనీ కుమార్, దేవేంద్ర, భవన్, నిరూప, శ్రీనివాసులు రెడ్డి, లక్ష్మీ నారాయణ, చంద్ర శేఖర్, ఏటుఓ 1, 2 స్వాతి , హరికృష్ణ పాల్గొన్నారు.

## శ్రీ దుర్గా మాతకు వైభవంగా పుష్పయాగం

బద్వేలు అర్బన్, జనవరి24 (ప్రభాత వార్త):



బద్వేలు పట్టణంలోని పోలీసు స్టేషన్ ఆవరణలో వెలసిన శ్రీ దుర్గా సమేత మల్లేశ్వర స్వామి దేవాలయం 21వ వార్షికోత్సవ వేడుకలను ఆలయ ప్రధాన అర్చకులు ప్రదీప్‌కుమార్ శర్మ ఆధ్వర్యంలో శనివారం తెల్లవారుజామునుంచే సుప్రభాత సేవ, వివిధ రకాల ప్రత్యేక పూజలతో కార్యక్రమాన్ని వైభవంగా ప్రారంభించారు. తెల్లవారుజామునే కనకదుర్గమ్మ అమ్మవారికి 108 కలశాలతో 9 నదుల జ్వాలాలతో, బంగారు, వెండి పుష్పాలతో ప్రత్యేక అభిషేక కార్యక్రమం నిర్వహించారు. అనంతరం మహన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకం, తదుపరి చండి హోమం కార్యక్రమాన్ని నిర్వహించారు. మధ్యాహ్నం కనకదుర్గమ్మ అమ్మవారిని దర్శించుకున్న భక్తులకు అన్నప్రసాద కార్యక్రమం ఏర్పాటు చేశారు. సాయంకాలం దుర్గామాతకు ప్రీతికరమైన 21 రకాల పుష్పాలతో అత్యంత వైభవంగా మహాపుష్పయాగం కార్యక్రమం నిర్వహించారు.వార్షికోత్సవ వేడుకలలో అమ్మవారిని తెల్లవారుజామునుంచే దర్శించుకున్నారు. అమ్మవారికి ముత్యాల చీరతో అమ్మవారు దర్శనమిచ్చారు. అనంతరం అమ్మవారిని దర్శించుకున్న వారికి సబ్‌జైలు సూపరింటెండెంట్ శ్రీహరి, మాజీ మార్కెట్‌యార్డు డైరెక్టర్ పబ్బతి చంద్రశేఖర్, ఊరిబిండి అశోక్ కుమార్‌రెడ్డి, మనోహర్ రెడ్డి, బీరం రవిశంకర్‌రెడ్డి, వడ్లపూటి నాగభూషణం, మరియు పలువురు కమిటి సభ్యులు ప్రత్యేక ప్రసాదాలు ఏర్పాటు చేశారు. ఈకార్యక్రమంలో అర్బన్ సీఐ లింగప్ప, కేవి.సుబ్బారావు, చెన్నక్రిష్ణ, చక్రపాణి, పబ్బతి సత్యనారాయణ,మేధాహాల్ భార్గవ్ సుబ్బారావు,మహిళా మండలి అధ్యక్షురాలు దేవతి లలిత, సుబ్బారావు,పెనల సు బ్రమణ్యం, లాయర్ చంద్ర ఓబుల్‌రెడ్డి, రమణారెడ్డి, సుబ్బారావు, పెరుగు వెంకటయ్య, పలువురు కమిటి సభ్యులు, పట్టణప్రజలు, భక్తులు విశేష సంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు.



## ఈ క్రాప్ తప్పనిసరిగా నమోదు చేసుకోవాలి

జమ్మలమడుగు, జనవరి 24, ప్రభాతవార్త:

రాయలసీమ వ్యాప్తంగా గడిచిన కాలంలో వర్షాలు బాగా పడ్డాయని కడప జిల్లా బీజేపీ కిసాన్ మోర్చా కోశాధికారి లక్ష్మీనారాయణ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సరైన సమయంలో వర్షాలు పడడం వలన బుడ్డశనగ 1 ఎకరానికి 7-8 బస్తాలయ్యేట్లు ఉన్నాయన్నారు. దేశ ప్రధాని నరేంద్ర మోడీ రైతులు పండించిన పంటలకు ధరల స్థిరీకరణ, గిట్టుబాటు ధరలు తీసుకురావడంతో రైతులకు లబ్ధి చేకూరుతుందన్నారు. ముఖ్యంగా రైతులు సాగు చేస్తున్న కందులు, మినుములు, పెసలు, జొన్నలను రాష్ట్ర ప్రభుత్వం కొనుగోలు చేస్తే రైతులకు వెసులబాటు కలుగుతుందన్నారు. రైతులు ప్రతి పంటకు ఈ క్రాప్ నమోదు తప్పనిసరిగా చేసుకోవాలని అందువలన రైతులు ఎన్ని ఎకరాలలో పంట సాగు చేవడతారో తెలుస్తుందన్నారు. అంతేకాక అకాల వర్షాభావం, ప్రకృతి వైపరీత్యంతో పంట నష్టం జరిగి రైతులు నష్టపోకుండా అప్పుల భారంతో ఇబ్బందులకు గురికాకుండా ఉంటుందన్నారు.

## బాలికల దినోత్సవం రోజున బాలికలకు స్పోర్ట్స్ కిట్లు

పులివెందుల జనవరి 24 , ప్రభాత వార్త :



పులివెందుల పట్టణం లోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో జాతీయ బాలికల దినోత్సవం సందర్భంగా కడప మై భారత్ కేంద్ర సహకారం తో స్నేహిత అమృత హస్తం సేవాసమితి ఆధ్వర్యంలో ప్రధానోపాధ్యాయులు గంగిరెడ్డి, స్నేహిత అమృత హస్తం సేవాసమితి ఉచిత విద్య ఉపాధ్యాయ బృందం సభ్యులు కృష్ణారెడ్డి, శైలజ,స్నేహిత అమృత హస్తం సేవాసమితి అధ్యక్షులు రాజు ల చేతుల మీదుగా వ్యాయామ ఉపాధ్యాయులు, బాలికలకు చెస్,హ్యాండ్ బాల్, ఫుట్ బాల్,వాలీబాల్ నెట్ తో కూడిన తదితర క్రీడా సామాగ్రి ని శనివారం పాఠశాలలో అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బాలిక ఎదిగితేనే దేశం అభివృద్ధి చెందుతుంది అని,బాలికల అభివృద్ధి, ఎదుగుదల అవ్వాలి అంటే చదువుతో పాటు క్రీడలలో రాణించాలని వారు ఆకాంక్షించారు.ఈ కార్యక్రమం లో పాఠశాల ఉపాధ్యాయ బృందం, విద్యార్థినిలు పాల్గొన్నారు.

## కోరం కోసం ఎదురుచూపులు

సుండుపల్లె,జనవరి24,ప్రభాతవార్త:

ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా గ్రామాల అభివృద్దే ధ్యేయంగా ప్రజాప్రతినిధులకు మరియు అధికారులకు మూడు నెలలకు ఒకసారి జరిగే సర్వసభ్య సమావేశం ఎంపీటీసీల కోరం లేక ఆలస్యంగా ప్రారంభమైంది. సమావేశానికి 6 మంది ఎంపీటీసీలు మరియు ఒక సర్పంచ్ మాత్రమే హాజరయ్యారు. ఈ సమావేశంలో రాయవరం గ్రామపంచాయతీకి సంబంధించి వైస్ ఎంపీపీ రెడ్డమ్మ మరియు రాయవరం సర్పంచ్ షరీఫ్ పారిశుద్ధ్య సమస్యపై వాదించుకున్నారు. గ్రామ సచివాలయాలకు సిబ్బంది సరిగ్గా హాజరు కావడం లేదని సమయపాలన పాటించలేదని పలువురు ప్రజాప్రతినిధులు తెలిపారు. మండలంలో పలు శాఖల అధికారులు తమ శాఖలలోని ప్రగతి నివేదికలను తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సుధాకర్ రెడ్డి, ఎంపీపీ రాజమ్మ, వైస్ ఎంపీపీ రెడ్డమ్మ, ఉపాధి ఏపీవో మాలిక్ భాష, వ్యవసాయ శాఖ అధికారి మహబూబ్ బాషా, డాక్టర్ దిలీప్ కుమార్, శేఖర్ రెడ్డి, ఎంపీటీసీలు, సర్పంచ్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## బాధ్యత కుటుంబానికి అండగా ఉంటాం..

కడప కార్పొరేషన్ జనవరి 24 ప్రభాతవార్త:

కడప నగరంలోని సెవెన్ రోడ్ సర్కిల్ వద్ద శ్రీ రామ శోభాయాత్ర లో బాణాసంచా పేలి గాయపడిన సెక్యూరిటీ గార్డు హరి మరణించడం బాధాకరమని మేయర్ పాక సురేష్ కుమార్ అన్నారు. వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. శనివారం కడప రిమ్స్ మార్చురీ వద్ద అయోధ్య ఐక్యవేదిక సభ్యుల తో కలిసి కడప నగర మేయర్ పాక సురేష్ కుమార్ మాట్లాడుతూ మృతుడు హరి కుటుంబం పేద కుటుంబమని అయోధ్య ఐక్య వేదిక సభ్యులందరూ వారి కుటుంబానికి న్యాయం చేయాలని ఇక్కడికి రావడం జరిగిందన్నారు. వారి కుటుంబానికి న్యాయం చేస్తామన్నారు. ఎమ్మెల్యే మాధవి రెడ్డి అతని భార్య కు ఉద్యోగ భద్రత కల్పిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్సీపీ కార్పొరేటర్లు సూర్య నారాయణ రావు, బాలస్వామి రెడ్డి, డివిజన్ ఇంచార్జిలు త్యాగరాజు, శ్రీ రంజన్ రెడ్డి, అయోధ్య ఐక్య వేదిక సభ్యులు వెంకట రెడ్డి, చెన్న కృ ష్ణా రెడ్డి, బండారు శివ కేశవ తదితర సభ్యులు పాల్గొన్నారు.

## అన్నదాన ప్రసాదశాలను పరిశీలించిన మఠాధిపతి..

బ్రహ్మంగారిమఠం జనవరి 24 ప్రభాతవార్త:



వీరబ్రహ్మేంద్ర స్వామి మఠం నూతన మఠాధిపతులు వసంత వెంకటాద్రి స్వామి శనివారం అన్నదాన ప్రసాదశాలను పరిశీలించారు. అనంతరం సిబ్బందికి తగు సూచనలు చేశారు. వంటలను నాణ్యతగా వుండాలని,పరిసరాలను పరిశుభ్రంగా ఎప్పటికప్పుడు ఉంచుకోవాలని ,భక్తులతో సేవ దృక్పథంతో మెలగాలని సూచించారు. అలాగే భక్తులతో కొద్దిసేపు మాట్లాడుతూ అన్నం పరబ్రహ్మ స్వరూపమని శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామివారి దర్శనానికి వచ్చిన ప్రతి భక్తుడు స్వామివారి అన్న ప్రసాదాన్ని స్వీకరించి స్వామి వారి కృపకు పాత్రులు కావాలని ఆయన తెలిపారు.

## ఆడపిల్ల అని అబార్షన్ చేయిస్తే జైలు శిక్ష

ప్రొద్దుటూరు అర్బన్, జనవరి 24 ప్రభాతవార్త



పట్టణంలోని అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్బీ రోడ్డు 2 పరిధిలోని శాస్త్రి నగర్ నందు శనివారం జాతీయ బాలిక దినోత్సవం సందర్భంగా ర్యాలీ నిర్వహించారు.ఈ ర్యాలీని ఉద్దేశించి మాజీ శాసనమండలి సభ్యుడు డాక్టర్ బచ్చల పుల్లయ్య మాట్లాడుతూ ఆడపిల్లను పుట్టనిద్దాం, ఎదగనిద్దాం, బ్రతకనిద్దాం, రక్షిద్దాం, ఆడపిల్ల దేశానికి గర్వకారణము అని తెలియజేశారు. వైద్యాధికారి మధు కుమార్ మాట్లాడుతూ ఆడపిల్ల చదివించడం వలన సాంఘికంగా సమాజంగా కుటుంబానికి ఎంతో ఉపయోగపడతాని తెలిపారు.కమ్యూనిటీ ఆర్గనైజర్, సుబ్బారెడ్డి మాట్లాడుతూ ఆడపిల్ల ఇంటికి దీపం, ఆడపిల్లలను మగపిల్లలతో సమానంగా చదివించాలని చెప్పారు. డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ శోభారాణి మాట్లాడుతూ సృష్టికి మూలము ఆడబిడ్డ, స్కానింగ్ లో ఆడపిల్ల అని, తెలిసి ఎవరైనా అబార్షన్ చేస్తే అబార్షన్ చేసిన డాక్టర్స్ కు, చేయించుకున్న వారికి చేయించుకోమని, బలవంతం చేసిన వారికి, ఐదు సంవత్సరాల నుండి పది సంవత్సరాల వరకు జైలు శిక్ష,ఐదువేల నుండి పది 50 వేల వరకు చేరినామా విధిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సెక్రటరీ ఉదయలక్ష్మి,అంగన్వాడీ వర్కర్స్,ఆశాలు పాల్గొన్నారు.

## విద్యార్థుల మెరుగైన విద్య కోసం ఉపాధ్యాయ బృందం కసరత్తు

రాజుపాళెం, జనవరి 24, ప్రభాతవార్త:



మండల పరిధిలోని కొర్రపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుతున్న పదవ తరగతి విద్యార్థులు మంచి భవిష్యత్తు కోసం పబ్లిక్ పరీక్షల్లో మంచి ఫలితాలు సాధించాలని ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సురేష్ బాబు ఆధ్వర్యంలో ఉపాధ్యాయ బృందం శనివారం రాత్రి సమయంలో ప్రతి విద్యార్థి ఇంటింటికి వెళ్లి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఆ విద్యార్థి ఇంటి దగ్గర ఎలా చదువుతున్నారు, వారి తల్లిదండ్రులు వారి పైన ప్రత్యేక దృష్టి సారించి వారి చేత రాత్రివేళ, తెల్లవారు జామున చదివించాలని పరీక్షా సమయం దగ్గర పడుతున్నందున ఇంటి దగ్గర విద్యార్థి యొక్క తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని, ఆ విద్యార్థి యొక్క భవిష్యత్తు గురించి ఉపాధ్యాయులు వివరించడం జరిగింది. పాఠశాలలో తరగతి గదిలో విద్యను బోధించడంతో పాటు, ప్రత్యేక తరగతులు నిర్వహిస్తూ వారికి మంచి విద్యను బోధిస్తున్నట్లు ఉపాధ్యాయ బృందం తెలిపారు. ప్రతి విద్యార్థి మెరుగైన విద్య కోసం వారి మంచి భవిష్యత్తు కోసం మేము తీసుకుంటున్నటువంటి చర్యలతో పాటు వారి తల్లిదండ్రులు కూడా ప్రత్యేకంగా వారి పైన శ్రద్ధ తీసుకుంటే మంచి ఫలితాలు సాధించవచ్చనే ఒక ఆశయంతో ఈ కార్యక్రమం చేపట్టినట్టు ప్రధానోపాధ్యాయులు సురేష్ బాబు బృందం తెలిపారు. ప్రతి విద్యార్థికి పదో తరగతి పరీక్షలు కీలకము కనుక ఇక్కడ మంచి ఫలితాలు సాధిస్తే వారి ఉన్నత భవిష్యత్తుకు దోహదపడుతుందని ఆ విద్యార్థుల తల్లిదండ్రులకు వివరించడం జరిగింది. ఇలా గ్రామంలో ప్రతి విద్యార్థి ఇంటికి రాత్రి వేళల్లో తిరిగి విద్యార్థి చదువుతున్నది లేనిది వారి స్థితిగతులను తెలుసుకోవడం వారి తల్లిదండ్రులుతో మాట్లాడడం చూసిన గ్రామస్తులు ఉపాధ్యాయ బృందమును అభినందించారు.

## 22 హెల్త్ క్లినిక్ అభివృద్ధికి 7.39 కోట నిధులు మంజూరు

రాజంపేట, జనవరి 24 ప్రభాతవార్త:



అభివృద్ధికి మారుపేరు కూటమి ప్రభుత్వం అని,రాజంపేట నియోజకవర్గంలో 22 హెల్త్ క్లినిక్ లఅభివృద్ధికి 7.39 కోట నిధులు మంజూరు టిడిపి అసెంబ్లీ ఇన్చార్జ్ చమర్తి జగన్మోహన్ రాజు వెల్లడించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు,వైద్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ బాబు చొరవతో నిధులు మం జూరు అయినట్లు తెలిపారు. రాజంపేట అభివృద్ధికి మరో ముందడుగుఅని పేర్కొన్నారు. రాజంపేట నియోజకవర్గంలోని విలేజ్ హెల్త్ క్లినిక్స్ , బ్లాక్ పబ్లిక్ హెల్త్ యూనిట్లుఅభివృద్ధికి ఈ నిధులు మంజూరు అయ్యాయని తెలిపారు.నందలూరు మండలంకు 1.94 కోట్లు విడుదల చేశారు. అందులో నాగిరెడ్డిపల్లి 36 లక్షలు, నందలూరు 36 లక్షలు,యెర్రచెరువుపల్లి 36 లక్షలు మంజూరైనట్లు తెలిపారు.రాజంపేట మండలంలో హస్తవరం 36 లక్షలు,పులపత్తూరు 36 లక్షలు,అప్పరాజుపేట 36 లక్షలు,కొల్లవారిపల్లె 9.40 లక్షలు,మందరం 9.40 లక్షలు,ఊటుకూరు 55 లక్షలు,సుండుపల్లి మండలంలో సొంతంవారిపల్లి 36 లక్షలు,టి. సుండుపల్లికు 36 లక్షలు, జి.రెడ్డివారిపల్లి 36 లక్షలు,ముదంపాడు కాస్స 9.40 లక్షలు,రాయవరంకు 50 లక్షలు నిధులు మజురయ్యాయి.వీరబల్లె మండలంలో తాటిగుంటపల్లి కు 36 లక్షలు,వంగిమల్ల 36 లక్షలు,ఒంటిమిట్ట మండలంలో రాచగుడిపల్లి 36 లక్షలు,మంటపంపల్లి 36 లక్షలు, ఒంటిమిట్టకు 50 లక్షలు, సిద్ధవటం మండలంలోసిద్ధవటం కు 55 లక్షలు నిధులు మంజూరైనట్లు తెలిపారు. నియోజకవర్గ అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించి నిధులు మంజూరు చేసిన ముఖ్యమంత్రికి జగన్మోహన్ రాజు కృతజ్ఞతలు తెలిపారు

## సమస్యల పరిష్కారమే అజెండాగా సమావేశం

పోరుమామిళ్ల రూరల్ జనవరి 24 ప్రభాతవార్త:
మండలంలో సమస్యల పరిష్కారమే అజెండాగా మండల సర్వసభ్య సమావేశం తహసిల్దార్ కార్యాలయ ప్రాంగణంలోని స్త్రీ శక్తి భవన్‌లో శనివారం నిర్వహించారు. వైస్ ఎంపీపీ సి.బాషా అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి అన్ని శాఖల అధికారులు హాజరుకాగా, ముఖ్య అతిథులుగా ఎమ్మెల్సీ డీసీ గోవిందరెడ్డి, ఎమ్మెల్యే డాక్టర్ సుధమ్మ లు పాల్గొని మాట్లాడుతూ ఎన్నికల సమయంలో రాజకీయాలు ఉండాలని, మిగిలిన కాలంలో ప్రజాసేవే ప్రధాన లక్ష్యంగా ఉండాలని పేర్కొంటూ, పార్టీలకు, వర్గాలకు అతీతంగా అభివృద్ధి పనులు చేపట్టాల్సిన అవసరం ఉందని స్పష్టం చేశారు. రైతులకు ఇన్పుట్ విత్తనాలు, స్టోరేజ్ రూములు, కోల్డ్ స్టోరేజ్ వంటి సౌకర్యాలు కల్పించి, బద్వేల్‌లోని పెద్ద రైతు బజారుకు ఏమాత్రం తీసిపోని విధంగా ఈ మినీ మార్కెట్ యార్డ్‌ను అభివృద్ధి చేసి నాలుగు మండలాల రైతులకు ఉపయోగపడేలా చూడాలని తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ గ్రామపంచాయతీల అభివృద్ధి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సమన్వయంతోనే సాధ్యమని, ప్రభుత్వాల సహకారం లేకుండా రోడ్లు, వీధి దీపాలు, డ్రైనేజీ వంటి మౌలిక వసతుల అభివృద్ధి కష్టమని తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి ముత్యాల ప్రసాద్, వైస్ ఎంపీపీ రాజశేఖర్, మార్కెట్ యార్డ్ చైర్మన్ సుప్రజ, ఎమ్మార్వో చంద్రశేఖర్ రెడ్డి, ఎంపీడీవో ఉపేంద్ర రెడ్డి, మండల ఎంపీటీసీలు, మండల సర్పంచులు, పలు శాఖ అధికారులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం

కలసపాడు, జనవరి 24 ప్రభాతవార్త:



రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా, కలసపాడు మండల కేంద్రంలో శనివారం జీరో గ్యాప్ శానిటేషన్ థీమ్‌తో ప్రత్యేక అవగాహన కార్యక్రమాలను నిర్వహించారు. మండల పరిషత్ అభివృద్ధి అధికారి మహబూబ్ బి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో విద్యార్థులు, మండల సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎం.పి.డి.ఓ మాట్లాడుతూ, ప్రతి గ్రామం, ప్రతి ఇల్లు పూర్తిస్థాయి పరిశుభ్రతతో ఉండాలన్నదే ఈ కార్యక్రమ ముఖ్య ఉద్దేశమని తెలిపారు. ప్రతి రోజూ శ్రమదానం చేస్తూ నా పరిసరాలను క్లీన్‌గా ఉంచుకుంటానని, ఇతరులకు కూడా సంపూర్ణ పారిశుధ్యం మరియు మరుగుదొడ్ల వినియోగంపై అవగాహన కల్పిస్తూ నా వంతు బాధ్యతను నెరవేరుస్తానని ప్రమాణం చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచి శివలీల డిప్యూటీ ఎంపీడీవో మురళీమోహన్ ఏవో సీతారాంరెడ్డి పంచాయతీ సెక్రెటరీ సృజన కోఆర్డినేటర్ సుధానందు తదితరులు పాల్గొన్నారు.

## స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర కార్యక్రమం

కలికిరి, జనవరి 24, ప్రభాతవార్త:



కలికిరి మేజర్ పంచాయతీలో శనివారం నిర్వహించిన స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర కార్యక్రమం విజయవంతమైంది. ఈ కార్యక్రమాన్ని ఎంపీడీవో భాను మూర్తిరావు ప్రారంభించారు. అనంతరం కలికిరి మేజర్ పంచాయతీ కార్యాలయం నుంచి ఎంపీడీవో కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా స్వర్ణాంధ్ర, స్వచ్ఛాంధ్ర కార్యక్రమం విజయవంతానికి ప్రజలు సహకరించాలని ఎంపీడీవో కోరారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో వినయ్, పంచాయతీ ఈవో అశోక్, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ వేణుగోపాల్‌రెడ్డి, ఎంపీడీవో కార్యాలయం సూపరింటెండెంట్ సురేంద్రబాబు, మండల కోఆర్డినేటర్ శంకర్, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## కలికిరిలో బాలికల దినోత్సవం

కలికిరి, జనవరి 24, ప్రభాతవార్త:



కలికిరి మేజర్ పంచాయతీ ఇందిరమ్మ కాలనీలోని జడ్పీ ఉన్నత పాఠశాలలో శనివారం వాల్మీకిపురం ఐసీడీఎస్ ప్రాజెక్ట్ అధికారిణి భారతి ఆధ్వర్యంలో బాలికా దినోత్సవం కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా భారతి బాలికలకు విద్యా ప్రాముఖ్యత, బాల్య వివాహాల వలన కలిగే నష్టాల గురించి బాలికలకు అవగాహన కల్పించారు. అనంతరం బాల్య వివాహాలకు వ్యతిరేకంగా బాలికలతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్ అరుంధతి, ఎస్.రెడ్డి సత్తాజ్, అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## మర్రికుంటపల్లెలో స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర కార్యక్రమం

కలికిరి, జనవరి 24, ప్రభాతవార్త:
మర్రికుంటపల్లె పంచాయతీ కొత్త గజ్జలవాండ్లపల్లెలో శనివారం స్థానిక సర్పంచ్ ఎ.రెడ్డిరామ్, పంచాయతీ కార్యదర్శి గంగాదేవీలు సచివాలయ సిబ్బంది స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో ఇంటింటికి వెళ్లి చెత్త సేకరణ చేశారు. అనంతరం స్థానిక సర్పంచ్ రెడ్డిరామ్ మాట్లాడుతూ పారిశుద్ధ్యం ప్లాస్టిక్ రహితకు ప్రజలు పంచాయతీ అధికారులకు క్లాప్ మిత్రలకు సహకరించాలని సర్పంచ్ కోరారు. ఈ కార్యక్రమంలో డిజిటల్ అసిస్టెంట్ ఉమామహేష్, వెల్ఫేర్ అసిస్టెంట్ గుణశేఖర్ పాల్గొన్నారు.

## సైబర్ నేరాలపై పోలీసులచే అవగాహన

నిమ్మనపల్లె, జనవరి 24 ప్రభాతవార్త :



అవగాహన కల్పిస్తున్న దృశ్యం

నిమ్మనపల్లె మండల పోలీసులు సిఐ ఆధ్వర్యంలో మండలంలోని అగ్రహారంలో శనివారం సైబర్ నేరాలపై అవగాహన ప్రజలకు కల్పించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ సైబర్ నేరాలు వృత్తిగా పెట్టుకొన్న వారు వివిధ రకాల్లో మోసపూరితంగా వ్యవహరిస్తూ ఉంటారని, అదే విధంగా రోడ్డు ప్రమాదాలు, బాల్యవివాహాలు, గంజాయి వంటి అసాంఘిక కార్యక్రమాలపై ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉంటాలని తెలిపారు. ఈ అవగాహన కార్యక్రమంలో సిఐతో పాటు నిమ్మనపల్లె ఎస్ఐ, కానిస్టేబుల్స్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా డిగ్రీ, పీజీ పరీక్షలు

ప్రొద్దుటూరు క్రైం, జనవరి 24, ప్రభాతవార్త:
నాగార్జున ఓపెన్ యూనివర్శిటీ ఆధ్వర్యంలో ప్రొద్దుటూరు పరిధిలోని వివిధ కళాశాలల్లో శనివారం ప్రశాంతంగా డిగ్రీ, పీజీ పరీక్షలు జరుగుతున్నాయి. ఎటువంటి అవకతవకలు జరగకుండా కాపీలు జరగకుండా చాలా పకడ్బందీగా పరీక్షలు నిర్వహించడం సంతోషించదగ్గ పరిణామం. ఎప్పుడు చూసినా ఓపెన్ యూనివర్శిటీ అంటేనే కాపీలు జరుగుతాయన్న అపోహ ఉండేది. ప్రస్తుతం ఉన్న అధికారులు రాజీ పడకుండా పకడ్బందీగా నిర్వహించడంతో విద్యార్థులు ఇబ్బంది పడ్డారు.

## స్వర్ణఆంధ్ర, స్వచ్ఛ ఆంధ్రాలో భాగస్వాములుకావాలి

### సర్పంచ్ పసుపులేటి చలపతి

మదనపల్లె, జనవరి 24 ప్రభాతవార్త :
రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్వర్ణ ఆంధ్రా, స్వచ్ఛ ఆంధ్రా కార్యక్రమంలో ప్రజలు భాగస్వామ్యులు కావాలని కురవంక సర్పంచ్ పసుపులేటి చలపతి పిలుపునిచ్చారు. శనివారం పంచాయితీ పరిధిలో స్వర్ణఆంధ్ర దినోత్సవంలో భాగంగా ఈ ఆకార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ చలపతి మాట్లాడుతూ పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవడం అందరి బాధ్యత అన్నారు. చెత్తను ఎక్కడ పడితే అక్కడ వేయరాదన్నారు. పంచాయితీ అధికారులు ఏర్పాటు చేసిన చెత్తకుండీల్లో వేయాలన్నారు. పంచాయితీ ప్రజల శ్రేయస్సుకు చిత్తశుద్ధితో పనిచేస్తున్నామని తద్వారా కురవంక పంచాయితీని అన్ని రంగాల్లో ముందుండేలా నిలపాలని తెలిపారు. ఈకార్యక్రమంలో వార్డు మెంబర్లు నాగరాజు, గొంగిడి క్రిష్ణమూర్తి, పంచాయితీ, సచివాలయ సిబ్బది పాల్గొన్నారు.

## చివరి ఎకరా వరకు సాగునీరు చేరాలన్నదే లక్ష్యం

పులివెందుల,జనవరి 24 , ప్రభాత వార్త :



చివరి ఎకరా వరకు సాగునీరు చేరాలన్నదే లక్ష్యమని సాగునీటిపై నిర్లక్ష్యం సహించ మని హెచ్ ఎల్ సి చైర్మన్ మారెడ్డి జోగిరెడ్డి అన్నారు. తుంగభద్ర ప్రాజెక్టు హైలెవెల్ కెనాల్ చైర్మన్ మారెడ్డి జోగిరెడ్డి లింగాల మండల పరిధిలోని కుడి కాలువను శుక్రవారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. కాలువ గట్ల బలహీనత కారణంగా ఏర్పడుతున్న లీకేజీలు, నీటి వృథా సమస్యలను ఆయన స్వయంగా పరిశీలించి అధికారులతో సమీక్ష నిర్వహించారు. కాలువ గట్లకు పడుతున్న గండ్ల వల్ల సాగు నీరు వృథాగా పోతుండటాన్ని గమనించిన చైర్మన్ మారెడ్డి జోగిరెడ్డి వెంటనే తాత్కాలిక మరమ్మతులు చేపట్టాలని ఇరిగేషన్ అధికారులను ఆదేశించారు. అంతేకాకుండా శాశ్వత పరిష్కారం కోసం అవసరమైన ప్రతిపాదనలు సిద్ధం చేసి, త్వరితగతిన పనులు ప్రారంభించాలని సూచించారు. ఈ సందర్భంగా స్థానిక రైతులు లీకేజీల కారణంగా నీటి ఒత్తిడి తగ్గి చివరి పొలాలకు సాగునీరు అందడం లేదని ఆయన దృష్టికి తీసుకువచ్చారు. దీనిపై స్పందించిన చైర్మన్, యుద్ధ ప్రాతిపదికన పనులు పూర్తి చేయాలని అధికారు లకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. నీటి సరఫరాలో ఎలాంటి అంతరాయం కలగకుండా నిరంతర పర్యవేక్షణ చేపట్టాలని సూచించారు. ఈ పర్యటనలో ఇరిగేషన్ శాఖ అధికారులు, కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మాఘమాసంలో శ్రీ వారికి ప్రత్యేక పూజలు

బద్వేలు అర్బన్ ,జనవరి 24, ప్రభాతవార్త :



పట్టణంలోని సిద్దవటం రోడ్డులో వెలసిన శ్రీ మహాలక్ష్మి గోదాదేవి సహిత శ్రీ వెంకటేశ్వరస్వామి, అభయాంజనేయ స్వామి దేవాలయంలో శనివారం ఆలయ పూజారి వీరేశాచార్యులు ఆధ్వర్యంలో వేంకటేశ్వర స్వామికి పంచామృతాభిషేకం, కుంకుమార్చన, పూజ కార్యక్రమాలతో పాటు స్వామికి పంచామృతాభిషేకం, కుంకుమార్చన, పలు రకాల విశేష పూజలు నిర్వహించారు. శనివారం నాటి పూజలలో ప్రత్యేక ఉభయదాతలుగా పబ్బతి చక్రపాణి, సతీమణి శ్రీదేవి, చెవుల వెంకటేశ్వర్లు, సతీమణి, నాగమణి, బొమ్మిడాయల ఆదినారాయణ సతీమణి సౌజన్య, మదుల్లపల్లి రవికుమార్ సతీమణి స్వర్ణ కుమారి కుటుంబ సభ్యులకు స్వామివారి సన్నిధిలో విశేష పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. కోరిన కోర్కెలు తీర్చే వెంకటేశ్వర స్వామి వారిని పలువురు భక్తులు, భక్తి, శ్రద్దలతో స్వామివారినిదర్శించుకుని తమ మొక్కులను తీర్చుకున్నారు. అనంతరం ఆలయ నిర్వాహకులు ఆలయనిర్వాహకులు వి.వి. రమణ పలువురు భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ మేనేజర్ రమణ,పలువురు భక్తులు పాల్గొన్నారు.

## వివోలు, సిఆర్‌పిలతో సమీక్ష సమావేశం

రామసముద్రం జనవరి 24 ప్రభాతవార్త
రామసముద్రం మండల కేంద్రం శ్రీ శక్తి భవనంలో శనివారం వివోలకు సంబందించిన విఒఎలతో ఈ నారీ మణులు సిఆర్‌పిలతో ఏపిఎం సాంబ శివ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధులుగా ఎస్ బి బ్యాంక్ మేనేజర్ భవాని పాల్గొన్నారు. ఈ శిక్షణా కార్యక్రమంలో ఈనారీ మణులు,సి ఆర్ పి ల ఆవశ్యకత,చేయవలసిన పనులు గురించి క్లుప్తంగా వివరించారు. పుస్తకాల ఆవశ్యకత విధానంపై శిక్షణ ఇవ్వడం జరిగింది. ఏపీఎం సాంబ శివ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రవేశ పెట్టిన ఈ నారీ కార్యక్రమం ద్వారా కమ్యూనిటీ రీసోర్స్ పర్సన్లు మారుమూల గ్రామాల్లో ని మహిళా సంఘాల బలోపేతానికి కృషి చేయాలన్నారు. ఈ శిక్షణా కార్యక్రమంలో మండల ఏపీఎం సాంబశివ, ఎస్ బి బ్యాంకు మేనేజర్ భవాని షాన్ వాజ్,సి సిలు గుణ శేఖర్, శ్రీనివాసులు,అకౌంటెంట్ హరిత, మండల సమాఖ్య ఓ.బి.లు, వి.ఓ.ఏ.లు,ఈ నారీమణులు, సి ఆర్ పి లు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఏ కొత్తకోటలో ఒకేరోజు నలుగురు మృతి

రామసముద్రం జనవరి 24 ప్రభాతవార్త
మండలంలోని ఏ కొత్తకోటలో ఒకేరోజు వివిధ కారణాలవల్ల నలుగురు వృద్ధులు మృతి చెందారు గ్రామానికి చెందిన వీరమ్మ 75 చంగమ్మ 80 వెంకటరమణ 75 మంగళ రెడ్డప్ప 75 ఒకే కాలానికి చెందిన నలుగురు వృద్ధులు ఒకేరోజు మృతి చెందడంతో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి వారందరూ గ్రామస్తులతో సఖ్యతగా ఉంటూ సంస్కృతి సంప్రదాయాలలో సూచనలు ఇచ్చేవారని అలాంటి పెద్దలను కోల్పోయామని కొలువులు అన్నారు కాగా ఒకేరోజు ఒకే గ్రామంలో నలుగురు మరణించడంతో మండల వ్యాప్తంగా చర్చనీయాంసమైంది.

## మూలపల్లిలో రీసర్వే కార్యక్రమం

సిద్ధవటం జనవరి 24 ప్రభాతవార్త.



రీసర్వే వల్ల రైతులకు ఉపయోగకరంగా ఉంటుందని మండల సర్వేయర్ సోమశేఖర్ తెలిపారు. మండలంలోని మూలపల్లి గ్రామంలో శనివారం జరిగిన గ్రామ సర్వేయరలు నిర్వహించిన రీసర్వే ను మండల సర్వేయర్ పరిశీలించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మూలపల్లి గ్రామంలో 916.39 ఎకరాల్లో రీసర్వే నిర్వహించడం జరుగుతుందన్నారు. ఇప్పటికీ దాదాపుగా 50 శాతం రీసర్వే పూర్తి చేయడం జరిగిందన్నారు. ఫిబ్రవరి 15వ తేది లోగా 100 శాతం రీసర్వే పూర్తి చేయడం జరుగుతుందన్నారు. రీసర్వే నిర్వహించడం వల్ల అన్నదమ్ముల మధ్య నెలకొన్న భూ సమస్యలు పరిష్కారం అవుతాయన్నారు. రీసర్వే చేస్తున్న భూముల యజమానులకు నోటీసులు ఇవ్వడం జరుగుతుందని రైతులు స్పందించి రీసర్వేకు సహకరించాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో వీఆర్వో గౌస్ పీర్, వీఆర్ఏలు పాల్గొన్నారు.

## జాతీయ బాలికల దినోత్సవ

గోపవరం. జనవరి 24. ప్రభాతవార్త.
గోపవరం మండలం పెద్ద గోపవరం గ్రామం నందు శాఖ ప్రోగ్రాంలో భాగంగా ఓడిఎఫ్ ప్లస్ వ్యక్తిగత పరిశుభ్రత పరిసరాల పరిశుభ్రత మరియు జాతీయ బాలికల దినోత్సవ కార్యక్రమాలు జరిపించడం అయినది ఈ కార్యక్రమాలన్నీ పంచాయితీ దెవలప్మెంట్ ఆఫీసర్ ఎస్ విజయకుమార్ అధ్యక్షతన గౌరవ ప్రజా ప్రతినిధులు ప్రభుత్వ అధికారు లు గ్రామ పెద్దలు ప్రజలు సచివాలయ సిబ్బంది గ్రామంలోని లైన్ డిపార్ట్మెంట్ అధికారులందరూ హాజరై కార్యక్రమాన్ని జయప్రదం చేయడమైనది

## బాలికలు అన్ని రంగాలలో ముందుండాలి..

సుండుపల్లె, జనవరి 24,ప్రభాతవార్త :



మండల పరిధిలోని రాయవరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని కూడుంవాండ్ల పల్లి జిల్లా పరిషద్ ఉన్నత పాఠశాల నందు జాతీయ బాలికల దినోత్సవం జరిగినది. ఈ సందర్భంగా డాక్టర్ శేఖర్ రెడ్డి మాట్లాడుతూ బాలికలు విద్య, ఆరోగ్యం, పోషణ పై వివక్ష చూపారాదని, మహిళలు అన్ని రంగాలలో ముందున్నారని చెప్పారు.పి ఎన్ డి టి 1994 చట్ట ప్రకారం లింగ నిర్ధారణ చేయరాదని,లింగ నిర్ధారణ చేస్తే చేసిన వైద్యులు, ప్రోత్స హించినవారు శిక్షర్హులని ఆయన తెలియజేసారు. అనంతరం బాలిక కల తో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ఏం పి హెచ్ ఇ ఒ వీర నారాయణ ప్రధానోపాధ్యాయులు అమృత నాయక్, ఉపాధ్యాయులు ఎ ఎన్ ఏం అనిత,ఆశాలు పాల్గొన్నారు.

## స్వచ్ఛరథమును ప్రారంభించిన ఎమ్మెల్యే పుట్టా

చాపాడు. జనవరి 24.ప్రభాతవార్త :



స్థానిక మండల పరిషత్ కార్యాలయం నందు శనివారం మైదుకూరు శాసనసభ్యులు పుట్టా సుధాకర్ యాదవ్ స్వచ్ఛ రథమును జెండాఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూరాష్ట్రప్రభుత్వం తలపెట్టిన పొడి చెత్తను అందజేసిఅందుకుతగిన వంట సరుకులు పొందు కార్యక్రమం లో భాగంగా నియోజకవర్గంలోని చాపాడు, దువ్వూరుమండలాలను పైలట్ ప్రాజెక్టుల కిందఎంపిక చేసినట్లుతెలిపారు. ఈ కార్యక్రమంద్వారాపాత వస్తువులను సేకరించి అందుకు సమానమైన విలువ గలనిత్యవసరవస్తువులను ప్రజలకు అందజేయడంజరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో వీర కిషోర్, తహసీల్దార్ రమాకుమారి, డిప్యూటీ ఎంపీడీవో హరినాథ,టిడిపి మండల అధ్యక్షుడుఅన్నవరం సుధాకర్ రెడ్డి, కేసికెనాల్ డిస్ట్రిబ్యూటరీ వైస్ చైర్మన్ ద్వార్శలగురివిరెడ్డి,కడప పార్లమెంటరీటిడిపిఅధికార ప్రతినిధిమునిశేఖర్రెడ్డి, మాజీ జెడ్పిటిసి మేకలబాబుమాజీ మండలాధ్యక్షుడు వై వెంకట సుబ్బారెడ్డి, వెలుగు ఏపిఎం శ్రీధర్, వివిధ గ్రామాల పంచాయతీ కార్యదర్శులు, అధికారులు పాల్గొన్నారు.

## మూడు రోజులపాటు శిక్షణ కార్యక్రమాలు

పీలేరు జనవరి 24 ప్రభాతవార్త:
రాష్ట్రవ్యాప్తంగా తెలుగుదేశం పార్టీ బలోపేతం కోసం విజయవాడ మంగళగిరి లోని టిడిపి కేంద్ర కార్యాలయంలో రాష్ట్రవ్యాప్తంగా మండల అధ్యక్ష కార్యదర్శులతో శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నారు. తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి పీలేరు నియోజవర్గ శాసనసభ్యులు నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి ఆదేశాల మేరకు అన్నమయ్య జిల్లా పీలేరు మండలం నుండి అధ్యక్ష కార్యదర్శులు వారణాసి శ్రీకాంత్ రెడ్డి పసుపులేటి లక్ష్మీకర 21, 22, 23 మూడు రోజులపాటు ఈ కార్యక్రమంలో శిక్షణ తరగతుల్లో పాల్గొనడం జరిగిందని వారు తెలిపారు. తెలుగుదేశం పార్టీ ప్రముఖ నాయకులు, మహిళా నాయకులు, మాజీ మంత్రులతో వారు సమావేశం అయినట్లు కూడా తెలిపారు.

## యువతతోనే దేశ భవిత

ప్రొద్దుటూరు అర్బన్, జనవరి 24, ప్రభాత వార్త




స్నేహ సేవాసమితి ఆధ్వర్యంలో స్థానిక మైదుకూరు రోడ్డులోని రాణి తిరుమల దేవి డిగ్రీ కళాశాలలో శనివారం ప్రిన్సిపాల్ చంద్రశేఖర్ రెడ్డి, ఎన్ఎస్ఎస్ ఆఫీసర్ వెంకటేశ్వర రెడ్డి అధ్యక్షతన 16వ జాతీయ ఓటరు దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా పాల్గొన్న తహసీల్దార్ గంగయ్య మాట్లాడుతూ 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు ఫాం 6ను పూర్తి చేసి ఓటును నమోదు చేయించుకోవాలని పిలుపు నిచ్చారు. అనంతరం సబ్ ట్రెజరీ ఆఫీసర్ తిరుపతి స్వామి మాట్లాడుతూ ప్రజాస్వామ్య దేశంలో ఓటు చాల విలువైనదని సూచించారు. భారతదేశంలో అత్యధిక ఓటు శాతం యువత దేనని, కావున యువత తలచుకుంటే దేశ భవిష్యత్తు మహోన్నత్తంగా తీర్చిదిద్దగలరని వివరించారు. అనంతరం ఆరవేటి చంద్రశేఖర్ రావు"ఓటే వజ్రాయుధం" అనే గేయాన్ని ఆలపించారు. రచయిత, కవి జింకా సుబ్రమణ్యం మాట్లాడుతూ అమూలమైన ఓటుని నోటుకు అమ్ముకోకుండా, సరైన, సమర్ధవంతమైన, సంస్కారవంతమైన నాయకులను ఎన్నుకోవాలని సూచించారు. అనంతరం ఓటరు ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటి తహసీల్దార్ అజయ్ బాబు, స్నేహ సేవా సమితి సభులు, ఉదయగిరి శివరామ్, రంగయ్య, కళాశాల సిబ్బంది వినోద్, సాయి, మహమ్మద్, నాగిరెడ్డి, విద్యార్థిని, విదార్థులు పాల్గొన్నారు.

## పరిశుభ్రతపై యువతకు దిశానిర్దేశం.

మైదుకూరు, జనవరి 24, ప్రభాతవార్త:



ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డా.పి. నారాయణ రెడ్డి అధ్యక్షతన స్వచ్ఛ ఆంధ్ర – స్వర్ణాంధ్ర జనవరి మాస కార్యక్రమాన్ని 24 జనవరి 2026న ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ డాక్టర్ పి నారాయణ రెడ్డి ఉపన్యాసంలో మాట్లాడుతూ పరిసరాల పరిశుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని, స్వచ్ఛత ద్వారా శారీరక మానసిక ఆరోగ్యం పెంపొందుతుందని, తద్వారా మంచి పురోగమిది సాధించడానికి వీలు పడుతుందని సూచించారు. కార్యక్రమంలో కమ్యూనిటీ హెల్త్ సెంటర్, ఆడోలిసెంట్ కౌన్సిలర్ సుబ్రమ్మణ్యం మరియు ఐసీటీసీ కౌన్సిలర్ ప్రసాద్ హాజరై, విద్యార్థులు మరియు అధ్యాపకులకు హెల్త్ అండ్ హైజిన్ అంశంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ సుభాన్ సాహెబ్,ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్, శాఖ కోఆర్డినేటర్ డా. పి.వి. కృష్ణారెడ్డి, కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేశారు.

## ఉచిత పశు వైద్య సిబిరం విజయవంతం

సుండుపల్లి, జనవరి 24,ప్రభాతవార్త :



మండల పరిధిలోని ముద్దుపాడు గ్రామ పంచాయితీ నందు గల పించా మరియు శివ రామాపురం లో శనివారం పాడి ఆరోగ్య శిబిరం నిర్వహించబడిందని డాక్టర్ విజయకుమార్ తెలియజేసారు. ఈ శిబిరంలో మొత్తం 62 పశువులకు వివిధ రకాల వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం లో పశు సంవర్ధక సహాయ సంచాలకులు డా.విజయ్ కుమార్ కొమ్మినేని మండల పశు వైద్యులు డా. రవి కుమార్ నారే,టి.బ్యూలా గ్రేస్ ఎ హెచ్ ఎ ,సుండుపల్లి మండల పశువైద్య సిబ్బంది మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## తంబళ్లపల్లెలో స్వచ్ఛ ఆంధ్రస్వచ్ఛ దివస్.

తంబళ్లపల్లె జనవరి 24 ప్రభాత వార్త ః
తంబళ్లపల్లె మండల కేంద్రంలో శనివారం స్వచ్ఛ ఆంధ్రస్వచ్ఛ దివస్ కార్యక్రమం లో భాగంగా పారిశుధ్య కార్యక్రమాలు చేపట్టారు. ఉదయం ఎంపీడీవో బాపూజీ పట్నాయక్, ఏవో థామస్ రాజా,డిప్యూటీ ఎంపీడీవో మారుతి కుమార్ ఏపీవో అంజనప్ప ఆధ్వర్యంలో అధికారులు పారిశుధ్య కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్వచ్ఛ ఆంధ్రస్వచ్ఛ దివస్ కార్యక్రమం విజయవంతం చేయడానికి ప్రతి ఒక్కరు సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి, ఏఈఓ సురేష్, పద్మావతి, ఉపాధి హామీ, ఐకెపి మహిళలు సచివాలయ అధికారులు పాల్గొన్నారు.

## నేటి పోటీ ప్రపంచంలో మహిళా సాధికారికత అవశ్యం.

బి కొత్తకోట జనవరి 24 ప్రభాతవార్త ః
నేటి పోటీ ప్రపంచంలో పురుషులతో సమానంగా మహిళా సాధికారిక అవసరమని ఎంఈఓ రెడ్డి శేఖర్ అభిప్రాయపడ్డారు. శనివారం కస్తూరిబా పాఠశాలలో జాతీయ బాలిక దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాలికలు హక్కుల కొరకు ఆత్మస్థైర్యం పెంపొందించడం, బాలిక విద్య ప్రోత్స హించాలన్నారు. ప్రపంచంలో మొదటి మహిళా ప్రధాని బండారి నాయకే, మన భారతదేశంలో ఇందిరాగాంధీ, మొదటి ఎవరెస్టు శిఖరాన్ని అధిరోహించిన మహిళ కుమారి బచేంద్రిపాల్, భారతదేశ మొదటి మహిళా న్యాయమూర్తి ఫాతిమా బిబి, మొదటి ఐపీఎస్ అధికారి కిరణ్ బేడీ, రోదసిలో ప్రవేశించిన మొదటి మహిళ సునీత విలియమ్స్ లను నేటి బాలికలు ఆదర్శంగా తీసుకోవాలన్నారు. నేటి బాలికలే రేపటి మహిళలని సమాజంలో సాగాభాగం ఉన్న మహిళలు విద్యతోనే ఆర్థికంగా నిలవడానికి చదువు ఒక్కటే మార్గమని సూచించారు. ఈ కార్యక్రమంలో కస్తూరిబా ప్రిన్సిపాల్ విశ్వలత, ఐసిడిఎస్ సూపర్వైజర్లు గౌరీదేవి, జయరాణి, రాధా, ఉషశ్రీ, మహిళా పోలీస్ బాలికలు పాల్గొన్నారు.

## ఘనంగా జాతీయ బాలికా దినోత్సవం వేడుకలు

మైదుకూరు, జనవరి 24, ప్రభాతవార్త:
మైదుకూరు మండలంలోని ఎం జె పి గురుకుల బాలికల విద్యాలయం వనిపెంట నందు అమ్మ సేవా సమితి ఆధ్వర్యంలో జాతీయ బాలిక దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగింది. కార్యక్రమంలో జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఆగేపాటి వెంకటరమణయ్య పాల్గొని బాలికను ఉద్దేశించి మాట్లాడుతూ బాల్య వివాహాలను ఎదిరించి చదువుల్లో రాణించి విద్య ఉద్యోగ వ్యాపార, రాజకీయ రంగాల్లో పురుషులతో పాటు స్త్రీలు కూడా అన్ని రంగాల్లో రాణించినప్పుడే సమానత్వం దక్కుతుందన్నారు. కార్యక్రమంలో జన విజ్ఞాన వేదిక సీనియర్ నాయకులు జయభారత్ రెడ్డి, ప్రముఖ మెజీషియన్ యడవల్లి హరేరామ్, సమరత సేవా ఫౌండేషన్ డివిజన్ ధర్మ ప్రచారఖ్ దేవి శెట్టి సుబ్రహ్మణ్యం, సుశీలమ్మ చారిటబుల్ ట్రస్ట్ నిర్వాహకులు ఇమ్మడిశెట్టి సతీష్ బాబు, వాగ్దాడం శివశంకర్ పాల్గొన్నారు.

## విద్యారంగ సమస్యలపై ఏఐఎస్ఎఫ్ నిరసన

బద్వేల్ అర్బన్ , జనవరి 24 , ప్రభాతవార్త




బద్వేల్ పట్టణంలోని ఏఐఎస్ఎఫ్ కార్యాలయంలో శనివారం నిర్వహించిన సమావేశంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు బత్తల శివ తేజ మాట్లాడుతూ రాష్ట్రంలో విద్యారంగ సమస్యలను ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తోందని ఆరోపించారు. పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్మెంట్ రూ.6400 కోట్లు వెంటనే విడుదల చేయాలని, మెడికల్ కళాశాలల్లో పీపీపీ విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. జీవో నెంబర్లు 77, 107, 108లను రద్దు చేయకపోతే పేద విద్యార్థులు ఉన్నత విద్యకు దూరమవుతారని అన్నారు. హాస్టల్ విద్యార్థులకు కనీస వసతులు కల్పించడంలో ప్రభుత్వం విఫలమైందని విమర్శించారు. విద్యారంగ సమస్యలు పరిష్కరించకపోతే విద్యాశాఖ మంత్రి లోకేష్ రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నాయకులు పాల్గొన్నారు.

## బాలికల హక్కుల పై అవగాహనా..

వేంపల్లి, జనవరి 24:(ప్రభాత వార్త)




ప్రాథమిక ఆరోగ్య కేంద్రం తాళ్లపల్లి పరిధిలోని వేంపల్లి తలిశెట్టి శేషమ్మ బాలికల ఉన్నత పాఠశాల లో మరియు శ్రీ వివేకానంద ప్రభుత్వ ఉన్నత విద్య కళాశాల డిగ్రీ కాలేజ్ నందు జాతీయ బాలిక దినోత్సవం నిర్వహించడం అయినది ఈ కార్యక్రమం గురించి వివరిస్తూ బాలికల విద్యా ఆరోగ్యం సాదికేతర రక్షణ మరియు బాలికల ను రక్షించాలి బాలికలను చదివించాలి బాలికలను ఎదగనివ్వాలి (బేటి బచావో బేటి పడావో) బాలికల హక్కులను నిరోధించాలి మరియు ఆడబిడ్డలను కాపాడాలి మరియు ఆడబిడ్డలను చదివించాలి అనే నినాదంతో నినాదంతో అంతేకాకుండా బాల్య వివాహాలు నిరోధించాలి సరైన వయసులో వివాహము జరిపించాలి. స్త్రీని అన్నిరంగములలో రాణించే విధముగా ప్రోత్స హించాలి. ఈ బాలిక దినోత్సవం శ్రీమతి ఇందిరా గాంధీ గారు 1966 జనవరి 24వ తేదీన ప్రధానిగా ప్రమాణం స్వీకారం చేసిన సందర్భంగా ఆమె ఆమె స్ఫూర్తిగా 24 వ తేదీన జాతీయ బాలిక దినోత్సవం నిర్వహించడమైనది. ముఖ్యంగా హత్యలు జరగకుండా ఏ సి పి ఎన్ డి టి యాక్ట్ ద్వారా శ్రీ హత్యలను నిరోధించాలి. అలాగే శ్రీ వివేకానంద ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ నాగేంద్ర మరియు కాలేజీ సిబ్బంది పాల్గొన్నారు. అలాగే డాక్టర్, శాంతి పి ఎస్ సి తాళ్లపల్లి మెడికల్ ఆఫీసర్ మరియు డాక్టర్ సి పృథ్వి కుమార్ రెడ్డి మెడికల్ ఆఫీసర్ మరియు వైద్య అధికారులు అయి నా వెంకటరత్నం కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ మరియు సూపర్వైజర్ కే అంకయ్య మరియు ఆశా నోడల్ ఆఫీసర్ అయిన ఏ అరుణాదేవి అంతేకాకుండా ఈ కార్యక్రమంలోఆర్ కే ఎస్ కే నోడల్ ఆఫీసర్ ప్రభావతి మరియు కార్యక్రమంలో ఏ ఎన్ ఎం లు, అరుణ, టి లక్ష్మీదేవి , జ్యోతి ఎం ఎల్ హెచ్ పి.పద్మజ ఆశా వర్కర్స్ లు రమణమ్మ, గౌతమి, కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది

## సాంప్రదాయ ఆహార ఉత్పత్తులు ఆరోగ్యకరం

వైవీయూ, జనవరి 24, ప్రభాతవార్త:




సాంప్రదాయ ఆహార ఉత్పత్తుల వినియోగం మన దైనందిన జీవితం లో భాగం కావాలని యోగి వేమన విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య బెల్లం కొండ రాజశేఖర్ ఆకాంక్షించారు. యోగి వేమన విశ్వవిద్యాలయం బయోటెక్నాలజీ విభాగం , ప్రధానమంత్రి ఉచ్చతర్ శిక్షా అభియాన్ ( పీఎం ఉష ) ఆధ్వర్యంలో "సాంప్రదాయ వ్యవసాయ పద్ధతులపై" ఒక రోజు వర్క్‌షాప్‌ను వైవీయూలోని అన్నమాచార్య సెనెట్ హాల్లో శనివారం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరై వైస్‌ఛాన్సలర్ ప్రొఫెసర్ బెల్లంకొండ రాజశేఖర్ మాట్లాడుతూ వ్యవసాయం చాలా ముఖ్యమైనది అన్నారు. వృత్తిగా ఎలా ఉపయోగపడుతుందో విశ్లేషించారు. చేశారు. సాంప్రదాయ ఆహార ధాన్యాల వినియోగం పైపు ప్రజలందరి దృష్టి మళ్లిందని ఇది ఆరోగ్యకర సమాజానికి సూచిక అన్నారు. నేచురల్ బయోప్రొడక్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్ హైదరాబాద్ ,24 మంత్ర వ్యవస్థాపకుడు మరియు శ్రేష్ట మేనేజింగ్ డైరెక్టర్ శీలం రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ నేలలో ఆర్గానిక్ కార్బన్ ఉన్నప్పుడు మైక్రో ఆర్గానిజం అభివృద్ధి అవుతుందని తద్వారా మంచి పంట వస్తుందన్నారు. నేనులో పోషకాలు బలంగా ఉండాలంటే పంట మార్పిడి పద్ధతులను పాటించాలని తెలిపారు.

## పరిశుభ్రతపై విద్యార్థులచే ర్యాలీ

సిద్ధవటం జనవరి 24 ,ప్రభాతవార్త :
పరిసరప్రాంతాలు శుభ్రత పాటించాలని విద్యార్థులచే ర్యాలీ నిర్వహించారు మండల కేంద్రమైన సిద్ధవటంలో స్వచ్ఛ ఆంధ్ర, స్వర్ణాంధ్ర, కార్యక్రమంలో భాగంగా జిల్లా పరిషత్ హై స్కూల్ విద్యార్థులచే ర్యాలీ నిర్వహించారు ఈ సందర్భంగా ఏవో సోమశేఖర్ మాట్లాడుతూ వ్యక్తిగత పరిశుభ్రత, పరిసర ప్రాంతాలు పరిశుభ్రంగా పెట్టుకోవాలని వి ద్యార్థులచే బస్టాండ్ , నుండి, పోలీస్ లైన్ వరకు పరిశుభ్రత పై అవగాహన కొరకు ర్యాలీ నిర్వహించామని పరిసర ప్రాంతాలు శుభ్రంగా పెట్టుకుంటే సీజన్ వ్యాధులు దరిదాపుల్లోకి రావని తెలిపారు అనంతరం విద్యార్థులకు అం దిస్తున్న డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజనం పరిశీలించి పరిసర ప్రాంతాలు శుభ్రంగా పెట్టుకోవాలని తెలియజేశారు ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో రవీంద్ర వర్మ, ఏపీఓ నరసింహులు, స్కూల్ హెడ్మాస్టర్, సుజాత, అంగన్వాడి సూపర్వైజర్ వరలక్ష్మి, ఉపాధ్యాయులు విద్యార్థులు, సచివాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.





**డాక్యుమెంట్ పోయినది**

వెలుగోటి నరసయ్య, తండ్రి: వి నరసయ్య (లేట్) D.No: 4/233 వీరపునాయన పల్లి (విలేజ్ & మం) వైయస్సార్ కడప (జిల్లా) ఏ.పీ., వీరపునాయనపల్లి బస్టాండ్ నుండి వెళుతుండగా బ్యాగుతో సహా అందులోని మా ఇంటి ఒరిజినల్ డాక్యుమెంట్ పోయినది.
నెం: 723/2011 24.02.2011.
దొరికిన వారు పై అడ్రస్‌కు తెలియజేయగలరు.

**LEPAKSHI HANDICRAFTS EMPORIUM**
KADAPA
2nd CALL - RE - TENDER - CALL NOTICE

| S.No. | Name of the Work | ECV |
|---|---|---|
| 1. | Renovation of the existing Lepakshi Handicrafts emporium at Kadapa | Rs. 15.00 Lakhs |
| 2. | Bid Calling Date | 25.01.2026 |

For further details regarding detailed Tender Notification, Specifications and submission process, please visit www.lepakshihandicrafts.gov.in.
Sd/- Manager, Lepakshi Handicrafts Emporium, Kadapa. Ph: 9849900934.

## రోగనిరోధక శక్తి, విద్యార్థులలో అవగాహన

కడప జనవరి 24 ప్రభాతవార్త



DBT STAR కాలేజ్ స్కీమ్ కింద, కడపలోని గవర్నమెంట్ కాలేజ్ ఫర్ మెన్‌లోని జువాలజీ విభాగం, "ఇమ్యూనిటీ: ఎ సేఫ్టీ షీల్డ్ ఎగైనెస్ట్ హ్యూమన్ డిసీజెస్" అనే ఆహ్వాన ప్రసంగాన్ని విజయవంతంగా నిర్వహించింది. మంచి ఆరోగ్యాన్ని కాపాడుకోవడంలో మరియు వ్యాధులను నివారించడంలో రోగనిరోధక శక్తి యొక్క ప్రాముఖ్యత గురించి విద్యార్థులలో అవగాహన కల్పించడం ఈ కార్యక్రమం లక్ష్యం. ప్రిన్సిపాల్ రవికుమార్ పరిచయ ప్రసంగంతో కార్యక్రమం ప్రారంభమైంది. తన పరిచయంలో, విద్యార్థుల శాస్త్రీయ జ్ఞానం మరియు పరిశోధన ఆసక్తిని పెంచడంలో విద్యా కార్యక్రమాలు మరియు ఆహ్వాన ఉపన్యాసాల ప్రాముఖ్యతను ఆయన నొక్కి చెప్పారు. వ్యాధి నివారణ మరియు మొత్తం శ్రేయస్సులో బలమైన రోగనిరోధక వ్యవస్థ కీలక పాత్ర పోషిస్తుందని ఉపన్యాసం ఇచ్చారు. డాక్టర్ నాగేంద్రకుమార్, డాక్టర్ నవనీశ్వర్ రెడ్డి, డాక్టర్ వై. అపర్ణ, మరియు ఇతర సిబ్బందితో సహా అధ్యాపక సభ్యులు, వివిధ విభాగాల విద్యార్థులతో పాటు గూగుల్ మీట్ మరియు యూట్యూబ్ ద్వారా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమం సమాచారంతో కూడిన మరియు విజయవంతమైన చర్చతో సెషన్ ముగిసింది.

## ఉచిత పశు వైద్య శిబిరానికి విశేష స్పందన

ఒంటిమిట్ట జనవరి 24 ప్రభాతవార్త



మండలం మలకాటి పల్లి గ్రామంలో స్థానిక పశు వైద్య సహాయ సంచాలకులు ఉమా ఆధ్వర్యంలో సిబ్బంది శనివారం ఉచిత పశు వైద్య శిబిరం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి సంయుక్త సంచాలకులు శ్రీనివాసులు, ఈవోడిఎల్‌డిప ఉపసంచాలకులు తిమ్మారెడ్డి, కడప డివిజన్ ఉపసంచాలకులు శ్రీనివాసుల రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా గ్రామంలోని రైతుల పశువులకు ఉచిత చికిత్సలు నిర్వహించడం జరిగింది. నట్టల నివారణ ప్రతి పది రోజుల దూడ నుంచి పెద్ద పశువుల వరకు తప్పనిసరిగా వేయాలని దానివల్ల జంతు సంక్షేమంలో తాము భాగస్వాములు అవుతారని స్పష్టం చేశారు. 27 పశువులకు గర్భ కోశ వ్యాధుల చికిత్సలు, 72 లేగ దూడలకు నట్టల నివారణ చికిత్సలు, 35 పెద్ద పశువులకు నట్టల నివారణ చికిత్సలు, 296 కోళ్లకు ఎఫ్ ఆర్ డి వ్యాక్సిన్ నిర్వహించడం జరిగిందని అధికారులు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక పశు వైద్య సిబ్బంది డాక్టర్ స్వాతి, డాక్టర్ రమ్య, విఎల్‌వో రాణి, జేవివో సుబ్బలక్ష్మి, రవణ నాయక్, సురేష్‌కుమార్, ఉమాబాయి, గోపాలమిత్రలు మూర్తి, కళ్యాణ్ ,తదితరులు పాల్గొన్నారు.

## ప్రాక్టికల్ ఎగ్జామైనర్స్‌కు అవగాహన సదస్సు

ఎడ్యుకేషన్ జనవరి 24 ప్రభాతవార్త :

ఇంటర్మీడియట్ ప్రాక్టికల్స్ ఎగ్జామినేట్స్‌కు అవగాహన సదస్సు నిర్వహించారు. నగరంలోని సెయింట్ జోసెఫ్ జూనియర్ కాలేజ్, మారియాపురం, సెమినార్ హాల్ నందు IPE 2026 సైన్స్ జూనియర్ లెక్చరులకు ప్రయోగ పరీక్షల విధివిధానాలు, ఎగ్జాంనర్లు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి, ప్రాంతీయ పర్యవేక్షణాధికారి అయిన టిఎన్‌వి వెంకటేశ్వర్లు వివరించారు. సీసీ కెమెరాల పరిరక్షణలో ప్రయోగ పరీక్షలు జరుగుతాయని, వాటికి తగు ఏర్పాటు చేసినట్లు తెలియజేశారు. ఈ నెల 27వతారీకు నుండి ఒకేషనల్ ప్రాక్టికల్ పరీక్షలు 16 కేంద్రలలో జరుగుతాయని, జనరల్ ప్రాక్టికల్స్ ఫిబ్రవరి 1 తేదీ నుండి ఫిబ్రవరి 10వ తేదీ వరకు 81 కేంద్రాల్లో రెండు దశలవారీగా ఉదయం 9 గంటల నుండి 12 గంటల వరకు , మధ్యాహ్నం రెండు గంటల నుండి ఐదు గంటల వరకు జరుగుతాయని తెలియజేశారు. ఈ పరీక్షలలో ఎటువంటి తప్పులకు తావు ఇవ్వకుండా ఎగ్జామ్స్ ఇంటర్మీడియట్ బోర్డు ఆదేశానుసారము ప్రాక్టికల్స్ జరిపించాలని ప్రాంతీయ పర్యవేక్షణ అధికారి టి ఎన్ వెంకటేశ్వర్లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డి.ఇ.సి.మెంబర్లు, తీ.శ్రీనివాసులు, రామిరెడ్డి , బి.రామకృష్ణారెడ్డిలు పాల్గొని ప్రాక్టికల్ గురించి తగు సూచనలు తెలియజేశారు. ఫిజిక్స్ కెమిస్ట్రీ బాటనీ జువాలజీ కి సంబంధించిన సబ్జెక్ట్ ఎక్స్పర్ట్ తమ సబ్జెక్ట్ ప్రాక్టికల్స్ గురించి వివరించారు.

## గాయాలైన వ్యక్తి చికిత్స పొందుతూ మృతి

ముద్దనూరు,జనవరి 24, ప్రభాతవార్త:

కడప తాడిపత్రి ప్రధాన జాతీయ రహదారిలో ప్రమాదవశాత్తు ద్విచక్ర వాహనానికి పంది అడ్డు రావడంతో బైక్ పై క్రిందపడి తలకు బలమైన గాయాలు అవ్వడంతో స్థానికులు 108 వాహనానికి సమాచారం ఇవ్వగా సిబ్బంది ఘటన స్థలానికి చేరుకుని చికిత్స అందిస్తూ జమ్మలమడుగు ప్రభుత్వ వైద్యశాలకు తంలించారు. కుటుంబ సభ్యుల వివరాల మేరకు ప్రొద్దుటూరులోని ఓ ప్రైవేట్ వైద్యశాలలో చికిత్స పొందుతూ మెరుగైన వైద్యం కొరకు కర్నూలు ప్రభుత్వ వైద్యశాలకు తరలిస్తుండగా శుక్రవారం మృతి చెందినట్లు పేర్కొన్నారు. ఈ ఘటనపై మేనమామ సుబ్రహ్మణ్యం శనివారం స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా ఏఎస్ఐ రమేష్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పేర్కొన్నారు.

## చెత్త సేకరణ ఆటోను సద్వినియోగపరచుకోండి

ముద్దనూరు, జనవరి 25,ప్రభాతవార్త:



మండలంలోని ఉప్పులూరు గ్రామానికి స్వచ్ఛంద కార్పొరేషన్ ద్వారా చెత్త సేకరణ ఆటో మంజూరు అయినా ఆటోలు మండల అభివృద్ధి అధికారిని రాధాకృష్ణ వేణి పూజా కార్యక్రమాలు నిర్వహించి శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ ద్వారా మన మండలానికి మంజూరు కావడం చాలా సంతోషకరమైన విషయం అని గ్రామ ప్రజలు ప్రతిరోజు చెత్త సేకరణ ఆటోలు సద్వినియోగపరుచుకొని చెత్త రహిత సమాజంగా తీర్చిదిద్దాలని కోరారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో కే వీరభద్రుడు, పంచాయతీ కార్యదర్శి నూర్ అహ్మద్, గ్రామ సచివాలయ సిబ్బంది, గ్రామ సర్పంచ్ పల్లా గంగయ్య, బిజెపి నాయకుడు శ్రీ గోపాలకృష్ణ, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## గుర్తు తెలియని వ్యక్తులు రెండు బైకులకు నిప్పు

ముద్దనూరు, జనవరి 25,ప్రభాతవార్త:

మండల పరిధిలోని బడుగు వారి పల్లె ఎస్సీ కాలనీలో శుక్రవారం అర్ధరాత్రి గుర్తు తెలియని వ్యక్తులు రెండు బైకులకు నిప్పు అంటించగా పూర్తిగా దగ్ధమైనట్లు బాధితులు తెలిపారు. బాధితుల వివరాల మేరకు బోనాల యుగంధర్, రాంప్రతాప్, ఇరువురు అన్నదమ్ముల రెండు ద్విచక్ర వాహనాలను ఇంటి బయట ఉన్న రెండు ద్విచక్ర వాహనాలను అర్ధరాత్రి గుర్తుతెలియని వ్యక్తులు నిప్పు అంటించగా పూర్తిగా కాలిపోవడంతో శనివారం స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసినట్లు బాధితులు తెలిపారు.

## వైసిపి జుబైల్ కన్వీనర్‌గా షేక్ మహబూబ్ ఇలాహి

కడప కార్పొరేషన్ జనవరి 24 ప్రభాతవార్త:



వైసిపి పార్టీ అధ్యక్షుడు వై.యస్. జగన్మోహన్ రెడ్డి ఆదేశాలతో జుబైల్ (సౌదీ అరేబియా) కన్వీనర్‌గా షేక్ మహబూబ్ ఇలాహిని పార్టీ నియమించింది. ఈ సందర్భంగా ఇలాహి మాట్లాడుతూ నా పై నమ్మకంతో నన్ను జుబైల్ (సౌదీ అరేబియా) కన్వీనర్‌గా నియమించినందుకు మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డికి, సహకరించిన కడప పార్లమెంట్ సభ్యులు అవినాష్‌రెడ్డి, జిల్లా అధ్యక్షులు పి. రవీంద్రనాథ్ రెడ్డి, మాజీ ఉప ముఖ్యమంత్రి అంజాద్ బాషా, రాజంపేట పార్లమెంట్ పరిశీలకులు కె. సురేష్, ఎన్ఆర్ఐ గ్లోబల్ కన్వీనర్ ఏ. సాంబశివారెడ్డి, గల్ఫ్ కన్వీనర్ ఇలియాస్ లకు కృతజ్ఞతలు తెలిపారు.

## లేవుట్ల క్రమబద్ధీకరణకు గడవు పొడిగింపు

యర్రగుంట్ల :జనవరి 24 ప్రభాతవార్త:

అనుమతులు లేని లేఅవుట్ల క్రమబద్ధీకరణ కొరకు రాష్ట్ర ప్రభుత్వం మరో మూడు నెలల గడువు పొడిగించినట్లు మున్సిపల్ కమిషనర్ శేష ఫణి శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ నేపథ్యంలో అనుమతులు లేని లేఅవుట్ల యజమానులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

## చెత్తకు సరుకులు ఫ్రీ స్వచ్ఛ రథాలు ప్రారంభం

యర్రగుంట్ల జనవరి 24 ప్రభాతవార్త :



ప్రజలు స్వచ్ఛ రథాలను సద్వినియోగం చేసుకుని పొడి చెత్త ఇచ్చి బదులుగా నిత్యావసర సరుకులు తీసుకోవాలని యర్రగుంట్ల ఎన్డీఏ కూటమి మండల ఇంచార్జీ మధుసూదన్ రెడ్డి, ఎంపిడివో వెంకటరమణ పిలుపునిచ్చారు. శనివారం మండల పరిధిలోగల చిలమకూరులో గ్రామ పంచాయతీల కోసం ఎంపిక చేసిన స్వచ్ఛ రథాలను ప్రారంభించారు. పొడి చెత్త డంపింగ్ యార్డుకు చేరకుండా రీ సైక్లింగ్ ప్రక్రియకు వెళ్ళటం ద్వారా పర్యావరణానికి మేలు చేయాలనే సంకల్పంతో రాష్ట్ర ప్రభుత్వం ఈ కార్యక్రమం చేపట్టినట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో ఎన్డీఏ కూటమి నాయకులు, కార్యకర్తలు, సచివాలయ సిబ్బంది,ప్రజలు పాల్గొన్నారు

## కొనసాగుతున్న అన్నదానం

ప్రొద్దుటూరు జనవరి 24 ప్రభాతవార్త



ప్రొద్దుటూరు పట్టణంలో నాలుగు సంవత్సరాలుగా టిడిపి పట్టణ అధ్యక్షులు చల్లా రాజగోపాల్ యాదవ్ ఆధ్వర్యంలో ప్రతి శనివారం మరియు పౌర్ణమి రోజున అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్న సంగతి తెలిసిందే. అందులో భాగంగా శనివారం స్థానిక మైదుకూరు రోడ్డులోని అన్వర్ హాలు సమీపంలో ఏర్పాటుచేసిన అన్నదాన కార్యక్రమాన్ని చల్లా రాజగోపాల్ యాదవ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా సుమారు 1000 మంది ఈ అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రతి శనివారం మరియు పౌర్ణమి రోజున నిరుపేదలకు భోజన వసతి కల్పిస్తున్న చల్లా రాజగోపాల్ యాదవ్ అభినందనీయుడని కొనియాడారు. ఈ కార్యక్రమంలో చల్లా రవిశంకర్ యాదవ్ మూరబోయిన శ్రీనివాస యాదవ్ నల్లం రవిశంకర్ జయ చంద్ర బంగి శివ ప్రసాద్ యేసునాథరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## గొర్రెలకు మేకలకు నట్టల నివారణ మందులు

లక్కిరెడ్డిపల్లి : జనవరి 24 ప్రభాతవార్త



గొర్రెలకు మేకలకు నట్టల నివారణ మందులు తప్పకుండా తాపించాలని రాయచోటి పశు సంవర్ధక ఉపసంచాలకులు డాక్టర్ మాలకొండయ్య పేర్కొన్నారు. శనివారం దిన్నెపాడు పంచాయతీలోని నరసింహ రాజు గారి పల్లి, అప్పకొండయ్య గారి పల్లి గ్రామాలలో పాడి ఆవులకు, గొర్రెలకు, మేకలకు నట్టల నివారణ మందులు తాపించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్షాకాలంలో గొర్రెలు మేకలు చలికి వర్షానికి రోగాలు ప్రభలుతాయని దీనికి ప్రతి గొర్రెలు మేకలు ఉన్న రైతులు నట్టల నివారణ మందులు తాపించాలన్నారు. ప్రతి రైతు పశువుల భీమా గురించి అవగాహన కలిగి ఉండాలన్నారు. పశువు మృతి చెందితే 30,000 నాటావు మృతి చెందితే 15,000 ప్రభుత్వం బీమా ఇస్తుందన్నారు. ప్రతి రైతు వీటిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో లక్కిరెడ్డిపల్లి సహాయ సంచాలకులు బెనర్జీ, పశువైద్యాధికారి మహేష్, ఎల్ఎస్ఏలు ప్రసన్న బాబు, వెంకటరమణ, రెడ్డి ప్రసాద్, పవిత్ర, సుబ్బయ్య, శాంతిరాజ్ రాధిక రెడ్డి రేఖ రైతులు పాల్గొన్నారు.

## నీటి ఎద్దడి నివారణే ప్రధాన లక్ష్యం : ఎమ్మెల్యే

మదనపల్లె, జనవరి 24 ప్రభాతవార్త :



బోరును ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే

పట్టణంలో నీటి ఎద్దడి నివారణే ప్రధాన లక్ష్యం అంటూ ఎమ్మెల్యే షాజహాన్‌బాషా తెలిపారు. శనివారం మున్సిపాలిటి పరిధిలోని నీరుగట్టువారిపల్లె మాయబజార్, వివేకానంద స్కూల్ నందు విద్యార్థులకు తాగునీటి సౌకర్యం కల్పించేందుకు బోరును ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పట్టణంలోని ప్రతి పాఠశాలల్లోనూ విద్యార్థులకు తాగునీరు అందించేందుకు నిధులు మంజూరు చేయడం జరిగిందన్నారు. పట్టణంలో నీటిఎద్దడి ఉన్న ప్రాంతాలను గుర్తించి కొత్తగా బోర్లు డ్రిల్లింగ్ చేయడం జరిగిందన్నారు. అనంతరం ఎమ్మెల్యే మున్సిపల్ కమీషనర్ ప్రమీల ఆధ్వర్యంలో నిర్వహించిన స్వర్ణాంధ్ర, స్వచ్ఛాంధ్ర ర్యాలీని జెండా ఊపి ప్రారంభించారు. ఈ ర్యాలీ మిషన్ కాంపౌండ్ నుంచి పట్టణంల పలు వీధుల్లో జరిగింది. పట్టణ పరిశుభ్రతకు ప్రతి ఒక్కరూ చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే తెలిపారు.

## మున్సిపల్ నిధులతోనే పట్టణంలో అభివృద్ధి

### ఛైర్‌పర్సన్, వైస్‌ఛైర్మెన్, మాజీ ఛైర్మెన్‌లు

మదనపల్లె, జనవరి 24 ప్రభాతవార్త :



సమావేశంలో మాట్లాడుతున్న దృశ్యం

పట్టణంలో మున్సిపల్ నిధులతోనే అభివృద్ధి పనులు జరుగుతున్నాయని ఛైర్‌పర్సన్ మనూజారెడ్డి, వైస్‌ఛైర్మెన్ జింకాచలపతి, రాష్ట్ర ఖనిజ సంపద మాజీ ఛైర్మెన్ షమీంఅస్లాంలు తెలిపారు. పట్టణంలో అభివృద్ధి పనులకు సంబంధించి కౌన్సిల్‌లో ఆమోదమైన నిధులకు ఎమ్మెల్యే టెంకాయలు కొట్టి భూమిపూజ చేయడం జరుగుతుందన్నారు. ఎమ్మెల్యే ఎక్స్ ఆఫీషియో సభ్యులుగా కౌన్సిల్ సమావేశానికి వచ్చినపుడు రూ.400కోట్లు పట్టణాభివృద్ధికి ఇస్తానంటూ హామీ ఇవ్వడం జరిగిందన్నారు. ఇంతవరకు ఎమ్మెల్యే నుంచి ఒక్క రుపాయి కూడా మంజూరు కాలేదన్నారు. పట్టణంలో ఇప్పటి వరకు జరుగుతున్న పనులన్నీ మున్సిపల్ నిధులే అన్నారు. వైకాపా హయాంలో పట్టణం ఎంతో అభివృద్ధి చెందిందన్నారు. ఎంపి మిథున్‌రెడ్డి మదనపల్లె అభివృద్ధికి ఎంతో కృషి చేశారన్నారు. మెడికల్ కళాశాల, జాతీయ రహదారులు, కేంద్రవిద్యాలయం, బిటి కళాశాల యూనివర్శిటిగా మార్పుకు చర్యలు, ఏరియా ఆసుపత్రి అభివృద్ధికి నిధులు, షాదీమహాల్‌కు నిధులు, శ్మశాన వాటికకు, చేనేత భవన్‌కు నిధులు మంజూరు చేయడం జరిగిందన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఒక్క అభివృద్ధి పనికి కూడా నిధులు మంజూరు కాలేదన్నారు. కేవలం రోడ్ల ప్యాచ్ వర్కులకు నిధులు ఇచ్చారే తప్పా ఎక్కడా అభివృద్ధి జరిగిన దాఖలాలు లేవన్నారు. వైకాపా అభివృద్ధి పట్ల తాము చర్చకు సిద్ధం అన్నారు. ఈ సమావేశంలో కౌన్సిలర్లు పాల్గొన్నారు.

## మున్సిపల్ ఆధ్వర్యంలో స్వచ్ఛాంధ్ర ర్యాలీ

మదనపల్లె, జనవరి 24 ప్రభాతవార్త :



జెండాఊపి ర్యాలీ ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే

స్వచ్ఛంధ్ర,స్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా శనివారం మున్సిపల్ కమీషనర్ ప్రమీల ఆధ్వర్యంలో మహిళలు ర్యాలీ నిర్వహించారు. ఎమ్మెల్యే షాజహాన్‌బాషా ర్యాలీని జెండా ఊపి ప్రారంభించారు. పట్టణంలోని మిషన్ కాంపౌండ్ నుంచి చిత్తూరు రోడ్డు, టౌన్‌బ్యాంకు సర్కిల్, అవెన్యూరోడ్డు, బెంగుళూరు బస్టాండు వరకు మహిళలు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మహిళలందరూ పట్టణ పరిశుభ్రతకు చర్యలు తీసుకోవాలన్నారు. మున్సిపల్ వాహనాలకు తడి,పొడి చెత్తలను వేర్వేరుగా అందజేసి పరిశుభ్రతను పాటించాలన్నారు. కమిషనర్ ప్రమీల మాట్లాడుతూ పట్టణ పరిశుభ్రతే ప్రధాన ధ్యేయం అన్నారు. కార్యక్రమంలో మెప్మా మధుసూదన్‌రెడ్డి, ఆర్‌ఐలు శ్రీనివాసులు, తిరుమలరావు పాల్గొన్నారు.

## మున్సిపల్ ఆర్‌ఓగా పల్లవి

మదనపల్లె, జనవరి 24 ప్రభాతవార్త :



మున్సిపల్ ఆర్‌ఓగా జివి.పల్లవి నియామకం అయ్యారు. బి.కొత్తకోట మున్సిపల్ ఎఫ్ఎసి కమీషనర్‌గా ఉన్న ఆమె పదోన్నతిపై రెవెన్యూ అధికారిగా మదనపల్లె మున్సిపాలిటికి నియామకం అయ్యారు. ఈసందర్భంగా ఆర్‌ఓ మాట్లాడుతూ అన్నమయ్య జిల్లాలో సెల్షన్‌గ్రేడ్ మున్సిపాలిటిగా ఉన్న మదనపల్లె మున్సిపల్ అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. ప్రధానంగా రెవెన్యూశాఖలో ఆస్తిపన్ను, నీటిపన్ను వందశాతం వసూలు చేసి మున్సిపల్ అభివృద్ధికి కృషి చేస్తానన్నారు.

## వెలుగుస్కూల్‌లో వృద్ధులకు వైద్యపరీక్షలు

మదనపల్లె, జనవరి 24 ప్రభాతవార్త :

అమ్మచెరువుమిట్ట సమీపంలోని వెలుగు ప్రత్యేక పాఠశాలలో శనివారం వృద్ధులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. బొమ్మనచెర్వు వైద్యబృందం ఆధ్వర్యంలో వృద్ధులకు వైద్యశిబిరం జరిగింది. వెలుగు సెక్రటరీ ఎం.ఉదయ్‌మోహన్‌రెడ్డి వైద్యబృందాన్ని వెలుగు సంస్థకు ఆహ్వానించి వృద్ధులకు, చిన్నారులకు ప్రత్యేక వైద్యచికిత్సలు చేయించారు. డాక్టర్ దివ్య, సూపర్‌వైజర్ శ్రీనివాసులు, పార్వతమ్మ, విజయకుమారి, ల్యాబ్‌టెక్నీషియన్స్ షాకిరా, శ్రావణిలు వెలుగుసంస్థలో వృద్ధులకు షుగర్, బీపి, రక్తపరీక్షలు నిర్వహించి వైద్యసలహాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో వార్డన్ స్వీటీ, సోషల్ వర్కర్ గీత, ఎఎన్ఎం గీతాంజలి పాల్గొన్నారు.

## పూడిక తీయడంలో అధికారుల నిరక్ష్యం

ప్రొద్దుటూరు, జనవరి 24, ప్రభాతవార్త



ప్రొద్దుటూరు పురపాలక సంఘం పరిధిలోని మురుగునీటి కాలువలలో పేరుకుపోయిన చెత్తను తొలగించడంలో మున్సిపల్ అధికారులు నిరక్ష్యం వహిస్తున్నారని కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ ఇర్ఫాన్ భాష మండిపడ్డారు. శనివారం ఆయన 13వ వార్డులో ప్రజల సమస్యల పరిష్కార దిశగా మునిసిపల్ కమిషనర్‌తో కలిసి పర్యటించారు. ఈ పర్యటనలో మైదుకూరు రోడ్ సున్నం బట్టి ప్రాంతంలోని మురికి కాలువల్లో ఏర్పడిన చెత్తా చెదారాలను గుర్తించిన ఇర్ఫాన్ భాష మున్సిపల్ కమిషనర్‌కు వివరించారు. దాంతో మున్సిపల్ సిబ్బంది అక్కడి మురికి కాలువల్లో ఉన్న వ్యర్థాలను తొలగించారు. అనంతరం అక్కడే ఉండి మురికి కాలువల్లోని వ్యర్థాలను పూర్తిగా తొలగించే పనులను స్వయంగా పర్యవేక్షించారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు వెంటనే పరిష్కరించబడటంతో స్థానికులు సంతృప్తి వ్యక్తం చేశారు. వారానికి మూడు రోజులు పూడిక తీయాల్సిన క్రమంలో ఈ పనులను నిరక్ష్యం చేయడంపై శానిటేషన్ ఇన్స్పెక్టర్ మరియు సచివాలయ శానిటేషన్ సెక్రెటరీలను ఇర్ఫాన్ బాష ప్రశ్నించారు. అనంతరం ఇర్ఫాన్ భాష మాట్లాడుతూ ప్రజల సమస్యల పరిష్కారమే తమ ప్రథమ లక్ష్యమని, ప్రజల ఆరోగ్యం విషయంలో కాంగ్రెస్ పార్టీ రాజీ పడదని ప్రతి వార్డు, ప్రతి ప్రాంతం తమకు ముఖ్యమని తెలిపారు.

## ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోండి

లక్కిరెడ్డిపల్లి జనవరి 24 ప్రభాతవార్త




18 సంవత్సరాల నిండిన ప్రతి ఒక్కరు ఓటు హక్కును వినియోగించుకోవాలని ప్రిన్సిపాల్ రామ్మోహన్ రెడ్డి పేర్కొన్నారు. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ ఆధ్వర్యంలో జాతీయ ఓటర్ల దినోత్సవం పురస్కరించుకొని శనివారం స్థానిక వెంకటేశ్వర జూనియర్ కళాశాలలో విద్యార్థులతో మానవహారం నిర్వహించి ర్యాలీ నిర్వహించారు. ఓటు వజ్రాయుధం లాంటిదని ప్రతి ఒక్కరు ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు. ఓటు నమోదు చేసుకున్నవారు గ్రామీణ ప్రాంతంలో ప్రభుత్వ అవగాహన కార్యక్రమాలు చేపడుతుందని ప్రతి ఒక్కరు ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## లైన్ సోయింగ్ విధానంతో అధిక లాభాలు

గాలివీడు, జనవరి 24(ప్రభాతవార్త):



లైన్‌సోయింగ్ విధానంలో వరినాటడం ద్వారా రైతులు అధిక లాభాలు ఘడించవచ్చని ప్రకృతి వ్యవసాయ సిబ్బంది పేర్కొన్నారు. మండలంలోని గోరాన్‌చెరువు గ్రామంలో యూనిట్ ఇంచార్జి స్వాతి సొంత పొలంలో వరి (ఆర్ఎన్ఆర్ 15048) రకం పంటను లైన్‌సోయింగ్ పద్ధతిల సాగు చేశారు. బీజామృతంతో నారుశుద్ధి చేసి, కొసలు తుంచి తూర్పు-పడమర దిశలలో లైన్లు తీయించారు. ఈ విధానం ద్వారా విత్తనం, భూమి ద్వారా వచ్చే తెగుళ్ల తగ్గుతాయని, దోమపోటు, పాము పోటు నివారించవచ్చని రైతులు తెలిపారు. గాలి, వెలుతురు సమృద్ధిగా లభించడంతో పంట ఆరోగ్యంగా పెరిగి, గంటలు బాగా కట్టి పిలకలు ఎక్కువగా వస్తాయన్నారు. మొత్తంగా లైన్‌సోయింగ్ విధానంతో కనీసం 50 శాతం వరకు దిగుబడి పెరిగే అవకాశం ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మోడల్ మేకర్ రామయ్య, యూనిట్ ఇంచార్జ్ స్వాతి, ఐసీఆర్‌పీలు నాగేశ్వరమ్మ, గంగాదేవి, పరమేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

## బాలికల దినోత్సవము

వీరపునాయుని పల్లి జనవరి 24 ప్రభాతవార్త




మండలంలోని వీరపునాయన పల్లె నందు సంగమేశ్వర ఉన్నత పాఠశాల నందు ఐసిడిఎస్ ఆధ్వర్యంలో బాలికల దినోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా హై స్కూల్ హెడ్మాస్టర్ సుభాషిని మాట్లాడుతూ బాలికలు తీసుకోవలసిన జాగ్రత్తలను వివరించారు ఈ సందర్భంగా ఐసిడిఎస్ సూపర్వైజర్ జయలక్ష్మి మాట్లాడుతూ బాలికలకు బాల్య వివాహాల పట్ల అవగాహనను కల్పించారు అనంతరం బాలికలచే ర్యాలీని నిర్వహించారు ఈ కార్యక్రమంలో హైస్కూలు విద్యార్థి విద్యార్థినీలు అంగన్వాడీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బెంగుళూరు రాజంపేట బస్సుల

# సుండుపల్లె మార్గంలో నడపాలి

సుండుపల్లె,జనవరి 24,ప్రభాతవార్త :

బెంగళూరు రాజంపేట ఆర్టీసీ బస్సుల సర్వీసెస్ లను రాకపోకలు సుండుపల్లె మార్గంలో నడపాలని రాయచోటి మండల లీగల్ సర్వీసెస్ కమిటీ మాజీ సభ్యులు సుండుపల్లె నివాసి యర్రపురెడ్డి విశ్వనాథరెడ్డి శనివారం ఒక పత్రిక ప్రకటన ద్వారా విజ్ఞప్తి చేశారు.రాజంపేట ఆర్టీసీ బస్టాండ్ నుంచి ప్రతి రోజూ రాత్రి 9 గంటలకు బయలుదేరి సుండుపల్లె మార్గంలో బెంగుళూరు వెళ్ళడం, తిరుగు ప్రయాణంలో మరుచటి రోజు సాయంత్రం సుండుపల్లె రాకుండా రాయచోటి నుంచి నేరుగా రాజంపేట నడుపుతున్నట్లు ఆయన పేర్కొన్నారు. అలాగే ప్రతి రోజూ ఉదయం 600 గంటలకు రాజంపేట ఆర్టీసీ బస్టాండ్ నుంచి బయలుదేరి నేరుగా రాయచోటి మార్గంలో బెంగుళూరుకు, మళ్ళీ అదే రోజున రాత్రికి తిరిగి రాయచోటి నుంచి నేరుగా రాజంపేట నడుపుతున్నట్లు ఆయన తెలిపారు. మండల కేంద్రము సుండుపల్లె మీదుగా రెండు ఆర్టీసీ బస్సుల రాకపోకలు నడిపేటట్లు చర్యలు తీసుకోవాలని ఆయన ఆర్టీసీ ఉన్నతాధికారులను విజ్ఞప్తి చేశారు.

## నాలుగు లేబర్ కోడ్లనూ రద్దు చేయాలి

పీలేరు జనవరి 24 ప్రభాతవార్త:




సమావేశంలో మాట్లాడుతున్న నాయకులు

ఎన్నో పోరాటాలు ఈ ఉద్యమాల ఫలితంగా సాధించుకున్న 44 కార్మిక చట్టాలలో 29 చట్టాలను సంపూర్ణంగా రద్దు చేసి, వాటి స్థానంలో 4 లేబర్ కోడ్లు తెచ్చి కార్మికుల హక్కులను, కేంద్ర ప్రభుత్వం కాలరాస్తుందని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబశివ విమర్శించారు. కార్మికులను విస్మరిస్తే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు గుణపాఠం తప్పదన్నారు. ఫిబ్రవరి 12న జరిగే సార్వత్రిక సమ్మె విజయవంతం చేయాలని కోరుతూ శనివారం పీలేరు ఏఐటీయూసీ కార్యాలయంలో ప్రభుత్వ పాఠశాలల ఆయాలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ కార్మిక, రైతు, వ్యవసాయ కార్మిక,ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఫిబ్రవరి 12న చేపట్టనున్న దేశ వ్యాపిత సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో ఏఐటీయూసీ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ వర్రి సురేష్ కుమార్, ఏఐటీయూసీ పీలేరు నియోజకవర్గ కార్యదర్శి నరసింహులు, స్కూల్ స్వీపర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి యశోద, వెంకటరత్నమ్మ,నీలావతి, నూర్జహాన్,ధరణమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి

పీలేరు జనవరి 24 ప్రభాతవార్త:



స్వచ్ఛరథం ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే

స్వర్ణాంధ్ర స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో అందరూ భాగస్వాములు కావాలని పీలేరు ఎమ్మెల్యే నల్లారి కిషోర్ కుమార్‌రెడ్డి పిలుపునిచ్చారు. శనివారం అన్నమయ్య జిల్లా, పీలేరు పట్టణంలోని పంచాయతీ కార్యాలయంలో జరిగిన స్వర్ణాంధ్ర స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో పాల్గొని అధికారులు, కూటమి శ్రేణులతో కలిసి ఎమ్మెల్యే "స్వచ్ఛ రథం" కు పచ్చజెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పారిశుధ్యం, ప్లాస్టిక్ రహితం, చెత్త సేకరణ పై అధికారులు, పంచాయతీ సిబ్బంది, ప్రజలతో కలిసి పర్యావరణ పరిరక్షణతోపాటు ఆరోగ్యకరమైన గ్రామాలుగా తీర్చిదిద్దేందుకు అందరూ భాగస్వాములు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో డిఎల్‌ఓ లక్ష్మీపతి, ఎంపీడీవో శివశంకర్, తహశీల్దారు శివకుమార్, పంచాయతీ ఈవో బ్రహ్మానంద రెడ్డి, ఏఎంసీ ఛైర్మన్ పురం రామమూర్తి, మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు శ్రీకాంత్ రెడ్డి, మాజీ అధ్యక్షులు అమర్నాథ్ రెడ్డి, యువజన నాయకుడు పసుపులేటి లక్ష్మీకర, ఇతర కూటమి శ్రేణులు, మండల అధ్యక్ష కార్యదర్శులు, ప్రజాప్రతినిధులు, అనుబంధ సంఘాలు, మహిళలు, నల్లారి అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## బాలికలు సమాజ స్పృహ కలిగి ఉండాలి

రామసముద్రం జనవరి 24 ప్రభాతవార్త




బాలికలు ఊహ తెలిసినప్పటి నుంచి సమాజ స్పృహను కలిగి ఉండాలని ఎంపీడీవో లీలా మాధవి అన్నారు. శనివారం జాతీయ బాలికల దినోత్సవం సందర్భంగా మండలంలోని పంచాయితీ కేంద్రం పుదిపట్లలో ఉన్నత పాఠశాల నందు బాలికలకు చట్టాలు బాల్య వివాహాలు వంటి వాటిపై అవగాహన కల్పించారు బాల్యవివాహాల వల్ల కలిగే అనర్థాలు ఫోక్సో చట్టం గుడ్ టచ్ బ్యాడ్ టచ్‌పై వారికి వివరించారు ఈ కార్యక్రమంలో ఎంఈఓ కేశవరెడ్డి ఐసిడిఎస్ ఎసిడిపిఓ సుజాత సూపర్వైజర్ సులోచన పాఠశాల ఉపాధ్యాయులు అంగన్వాడీ కార్యకర్తలు విద్యార్థులు పాల్గొన్నారు.

### గణతంత్ర దినోత్సవ వేడుకలను

## విధిగా అంబేద్కర్ చిత్ర పటంతో నిర్వహించాలి

పీలేరు జనవరి 24 ప్రభాతవార్త:



సమావేశంలో మాట్లాడుతున్న దృశ్యం

రాజ్యాంగ అమలు దినోత్సవాన్నే గణతంత్ర దినోత్సవంగా జరుపుకుంటారని ఆ వేడుకలను రాజ్యాంగ నిర్మాత,రూపకర్త డా.బి.ఆర్.అంబేద్కర్ చిత్ర పటంతో విధిగా నిర్వహించాలని మాలమహానాడు జిల్లా ఉపాధ్యక్షులు జెట్టి మల్లికార్జున ఆధ్వర్యంలో నేడు మాలమహానాడు కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాలమహానాడు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తుమ్మల ధరణ్ కుమార్ మాట్లాడుతూ భారత రాజ్యాంగ రచనకు 2 సంవత్సరాల 11 నెలల 18 రోజుల సమయం పట్టింది తన ప్రాణాలను సైతం లెక్క చేయకుండా రాజ్యాంగ రచన చేసిన మహానుభావులు డా.బి.ఆర్. అంబేద్కర్‌ని గణతంత్ర దినోత్సవ వేడుకలలో ఎందుకు విస్మరిస్తున్నారా అనేది అర్థం కావడం లేదని అగ్రహించారు. గణతంత్ర దినోత్సవాన్నీ పురస్కరించుకొని కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు అధికారికంగా డా.బి.ఆర్.అంబేద్కర్ చిత్ర పటం తప్పనిసరిగా పెట్టి ఆ మహానుభావుడు దేశం కోసం చేసిన కర్తవ్యాన్ని, త్యాగాన్ని, సేవలను ప్రజలకు, విద్యార్థులకు తెలియచేయమని ప్రభుత్వాలు ఉత్తర్వులు ఇస్తున్నప్పటికీ అధికారులు ఇలా నిరక్ష్యంగా వ్యవహరించటం సిగ్గు చేటని ఆవేదన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ప్రజా సేవా సంఘం నాయకులు మచ్చా రెడ్డెయ్య, మాలమహానాడు మండలం ప్రధాన కార్యదర్శి జెట్టి రాజశేఖర్, కార్యవర్గ సభ్యులు జెట్టి శివ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## చెంబకూరు,నల్ల చిన్నెపల్లె గ్రామాల్లో రచ్చబండ

రామసముద్రం జనవరి 24 ప్రభాతవార్త

మండలంలోని చెంబకూరు, కాప్పల్లె గ్రామ పంచాయతీ నల్లచిన్నె పల్లె గ్రామంలో చెంబకూరు గ్రామ పంచాయతీ వైసీపీ గ్రామ కమిటీ అధ్యక్షులు గామూసు కృష్ణమూర్తి, కాప్పల్లె గ్రామ పంచాయతీకి నల్లచిన్నెపల్లె శ్రీనివాసులు రాజు ఎన్నికయ్యారు. వైసీపీ పార్టీ మండల అధ్యక్షులు కేశవరెడ్డి, ఎంపిపి రమణారెడ్డి, స్టేట్ బిసి జనరల్ సెక్రటరీ గెవన్న,షాంషీర్,జీకే చంద్ర ఆధ్వర్యంలో రచ్చబండ కార్యక్రమం జరిగింది. మదనపల్లి నియోజకవర్గం సమన్వయ కర్త నిసార్ అహ్మద్ ఆదేశాలు మేరకు శనివారం రచ్చబండ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రామసముద్రం మండల వై ఎస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ అబ్జర్వర్ తట్టి శ్రీనివాసులు రెడ్డి హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో గ్రామ కమిటీలను ఎంపిక చేయడం జరిగింది. అనంతరం మండల వైసీపీ పార్టీ అబ్జర్వర్ శ్రీనివాసులు రెడ్డి మాట్లాడుతూ గ్రామాల్లో వైసీపీ ని బలోపేతం చేసి త్వరలో జరగబోయే స్థానిక ఎన్నికల్లో వైసీపీ విజయభేరి మోగించేలా వైసీపీ నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలన్నారు. రచ్చ బండ కార్యక్రమంలో పాల్గొన్నా తట్టి శ్రీనివాసులు రెడ్డి, కేశవరెడ్డి, ఎంపిపి రమణారెడ్డి, గెవన్న,తిప్పరాజు,జీకే చంద్ర, షాంషీర్, ఎంపిటీసీ విశ్వనాథ్ రెడ్డి,ఎల్ ఐ సి శ్రీనివాసులు, వాలిరెడ్డి నజీర్,బషీర్ రెడ్డివీరే గౌడ్, రాజన్న, బి. రామచంద్ర గణేష్ రెడ్డి, చంగప్ప, మంగరాజు, జింకలశ్రీనివాసులు,వరప్రసాద్,చంద్రశేఖర్,పి. రాము, శంకరప్ప, రామకృష్ణ,నాగార్జున తదితరులు పాల్గొన్నారు.



## ఆడపిల్లలకు రక్షణ కల్పించడం అందరి బాధ్యత



మదనపల్లె క్రైమ్, జనవరి 24 ప్రభాతవార్త.

సమాజంలో ఆడపిల్లలకు రక్షణ కల్పించడం, వారికి ఉన్నత విద్యను అందించడం అందరి బాధ్యత అని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి లక్ష్మీనరసయ్య పిలుపునిచ్చారు. శనివారం జాతీయ బాలికా దినోత్సవం సందర్భంగా మదనపల్లిలోని ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ లక్ష్మీనరసయ్య మాట్లాడుతూ జిల్లాలో 06 సంవత్సరాల వయస్సు గల బాలబాలికల లింగ నిష్పత్తి ఆందోళనకరంగా ఉందన్నారు. ప్రతి 1000 మంది బాలురకు కేవలం 931 మంది బాలికలు మాత్రమే ఉన్నారని, ఇది లింగ వివక్షకు నిదర్శనమని ఆవేదన వ్యక్తం చేశారు. స్కానింగ్ అనేది శిశువు ఆరోగ్యం కోసమే తప్ప లింగం తెలుసుకోవడానికి కాదని స్పష్టం చేశారు. 18 ఏళ్ల లోపు వివాహం చేయడం శిక్షార్హమని హెచ్చరించారు. సోషల్ మీడియా, సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. యుక్త వయసులో అమ్మాయిలు రక్తహీనతకు గురికాకుండా ప్రభుత్వం మధ్యాహ్న భోజనంలో రాగిజావ, బెల్లం చెక్కి, కోడిగుడ్లు అందిస్తోందని తెలిపారు. ప్రతి గురువారం ఐరన్ ఫోలిక్ యాసిడ్ మాత్రలు వేసుకోవాలని, వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని కోరారు. గుడ్ టచ్ బ్యాడ్ టచ్ పై అవగాహన కల్పించారు. అనంతరం విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డిఎంహెచ్ఓ రమేష్ బాబు, డాక్టర్ శ్రీధర్, దేవ శిరోమణి, భాస్కర్, మహమ్మద్ రఫీ, ప్రభాకర్, గంగయ్య గౌడ్, ప్రిన్సిపాల్ సూర్య శేఖర్ రెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ శ్రీనివాసులు, అధ్యాపకులు గురుమూర్తి, మోహనవల్లి, పట్టణ ఆరోగ్య కేంద్ర వైద్యులు, ఆశా కార్యకర్తలు, విద్యార్థులు పాల్గొన్నారు.

## స్వచ్ఛరథంను ప్రారంభించిన ఎమ్మెల్యే వరద



ప్రొద్దుటూరు జనవరి 24 ప్రభాతవార్త

రాష్ట్రంలో పర్యావరణ పరిరక్షణలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం స్వచ్ఛ రథం కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నట్లు ఎమ్మెల్యే నంద్యాల వరదరాజు రెడ్డి తెలిపారు శనివారం గోపవరం పంచాయతీ పరిధిలోని యానాది కాలనీలో ఏర్పాటు చేసిన స్వచ్ఛరథాన్ని ఆయన ప్రారంభించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన పాలనలో ఇల్లు లేని నిరుపేదలకు ఇళ్ల పట్టాలు ఇచ్చానని అందుకు నిదర్శనం యానాది కాలనీ అని ఆయన సంతోషం వ్యక్తం చేశారు. తనను ఎమ్మెల్యేగా ఆరుసార్లు గెలిపించిన ప్రజలకు మంచి చేయగలి అన్న ఆత్మసంతృప్తి కలుగుతుందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వంలో స్వచ్ఛ ఆంధ్ర ప్రదేశ్ లో భాగంగా గ్రామ పట్టణ పరిసరాల పరిశుభ్రత లక్ష్యంగా స్వచ్ఛ రథం కార్యక్రమాన్ని తీసుకువచ్చారన్నారు కావున ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని పర్యావరణ పరిరక్షణకు సహకరించాలని కోరారు. వాల్మీకి బోయ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ నల్ల బోతుల నాగరాజు మాట్లాడుతూ ఎంతో ప్రతిష్టాత్మకంగా పర్యావరణాన్ని పరిరకించేందుకు రాష్ట్ర ప్రభుత్వం స్వచ్ఛ రథం కార్యక్రమాన్ని చేపట్టిందన్నారు ఈ కార్యక్రమాన్ని ముఖ్యంగా మహిళలను చైతన్యవంతులు చేసేలా అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రారంభ దశలోనే అధికారుల నిర్లక్ష్యం స్పష్టంగా కనబడుతోందని అన్నారు. ఈ కార్యక్రమంలో డిఎల్పిఓ నూర్జహాన్ మాజీ ఎమ్మెల్సీ బచ్చల పుల్లయ్య మాజీ పట్టణ అధ్యక్షులు ఇవి సుధాకర్ రెడ్డి మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ లక్ష్మణ్ టిడిపి నాయకులు బచ్చల ప్రతాప్ పొట్టు లక్ష్మిరెడ్డి ఆవుల రాజేశ్వర్ రెడ్డి స్థానిక నాయకులు సుబ్బారావు శ్రేష్ఠి అధికారులు ప్రజలు పాల్గొన్నారు.

# పోక్సో కేసులో ముద్దాయికి క్షమాభిక్షతో పాటు జైలుశిక్ష రద్దు

### సుప్రీం కోర్టు ధర్మాసనం కీలక తీర్పు

(రాజ్యాంగంలోని 142వ నిబంధనను ప్రత్యేక అధికారాలను వినియోగించిన ధర్మాసనం)

బద్వేలు లీగల్, జనవరి 24 ప్రభాతవార్త:

రాజ్యాంగంలోని 142వ నిబంధన మేరకు తనకున్న ప్రత్యేక అధికారాలను వినియోగించుకుని పోక్సో కేసులో నేరస్తుడిగా వున్న ఓ వ్యక్తికి క్షమాభిక్షతో పాటు జైలు శిక్షను కూడా రద్దు చేస్తూ సుప్రీం కోర్టు ధర్మాసనం తే.28.10.2025న ఓ కీలక తీర్పును వెలువరించింది. నేరస్తుడుగా నిరూపితమైన ఓ వ్యక్తి నేరం రుజువైన తరువాత ఆ బాధితురాలిని పెండ్లి చేసుకోవడం, పుట్టిన బిడ్డతో సహా కలిసి కాపురం కొనసాగిస్తుండటం వంటి అంశాలను పరిగణనలోనికి తీసుకున్న సుప్రీం కోర్టు న్యాయమూర్తులు జస్టిస్ దీపాంకర్ దత్తా, జస్టిస్ అగస్టీన్ జార్జ్ మాసిహ్‌లతో కూడిన ధర్మాసనం ఈ తీర్పును వెల్లడించింది. కేసు వివరాలను పరిశీలిస్తే తమిళనాడుకు చెందిన కె.కిరుబాకరన్ అనే వ్యక్తి 2017వ సంవత్సరంలో ఓ మైనరు బాలికపై లైంగిక దాడికి పాల్పడగా పోలీసులు అతడిని అరెస్టు చేయగా న్యాయ విచారణ అనంతరం న్యాయ స్థానం అతనికి ఐపిసి సెక్షన్-366 (ప్రొటెక్షన్ ఆఫ్ చిల్డ్రన్ ఫ్రం సెక్సువల్ అఫెన్సెస్) క్రింద ఒక నేరానికి ఐదేళ్ళు, ఇంకొక నేరానికి పదేళ్ళ జైలు శిక్ష, జరిమానాను కూడా విధించింది. ఈ తీర్పును నిందితుడు మద్రాసు హై కోర్టులో సవాలు చేస్తూ "బాధితురాలిని తాను పెళ్ళి చేసుకున్నానని, బిడ్డతో సంతోషంగా ఉన్నాము". అని తెలిపాడు. కానీ 2021 సెప్టెంబరులో హైకోర్టు పిటీషన్ కొట్టివేయడంతో సుప్రీం కోర్టును ఆశ్రయించగా నిందితుడు చెబుతున్న విషయాలను నిర్ధారించుకునేందుకు సుప్రీం కోర్టు తమిళనాడు స్టేట్ లీగల్ సర్వీస్ అథారిటీని ఆదేశించింది. బాధితురాలు కూడా కోర్టు ముందు ఓ అఫిడవిట్టును దాఖలు చేస్తూ "తాను కె.కిరుబాకరన్ పై ఆధారపడ్డానని, అతనితోనే కలిసుండాలని నిర్ణయించుకున్నట్లు కూడా స్పష్టం చేసింది. బాధితురాలి తండ్రి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సుప్రీం కోర్టు విచారణకు హాజరై "కిరుబాకరన్ నేరాన్ని, శిక్షను రద్దు చేయడంపై తనకు ఏలాంటి అభ్యంతరం లేదు." అని స్పష్టం చేశారు. తమిళనాడు లీగల్ సెల్ అథారిటీ అధికారులు కూడా కిరుబాకరన్, బాధితురాలు కాపురం సజావుగానే చేస్తూ ఉన్నారని నివేదిక అందడంతో "భార్యా పిల్లలను బాగుగా చూసుకోవాలని, ఏ రకమైన ఇబ్బంది పెట్టినా తీవ్రమైన పరిణామాలు ఎదుర్కొనవలసి వస్తుంది." అని హెచ్చరిస్తూ సుప్రీం కోర్టు ధర్మాసనం అతడి నేరాన్ని, శిక్షనూ రెండింటినీ రద్దు చేసింది. కాగా కేసు విచారణ సందర్భంగా ధర్మాసనం కీలక వ్యాఖ్యలు చేస్తూ "కె.కిరుబాకరన్ చేసింది తీవ్రమైన నేరమే అయినప్పటికీ ఆ తరువాత జరిగిన పరిణామాలను, వాటి ప్రత్యేకతలను దృష్టిలో ఉంచుకుని తాము ఈ తీర్పును ఇస్తున్నట్లు స్పష్టం చేసింది. మైనరు బాలికలపై లైంగిక దాడులను నిరోధించేందుకే పోక్సో లాంటి చట్టాలను రూపొందించారని, శిక్షలను ఖరారు చేశారని కూడా తెలిపింది. ఇటువంటి శిక్షలను యథాతథంగా అమలు చేసే ముందు వాస్తవిక పరిస్థితులను కూడా పరిగణన లోనికి తీసుకోవలసిన అవసరం ఎంతైనా ఉంది." అని ధర్మాసనం పేర్కొంది. అన్నింటికీ ఓ లెక్కన కాకుండా ఆయా కేసులను బట్టి కోర్టు తీర్పులు ఇస్తుందని, అవసరమైన సందర్భాలలో కఠినంగానే కాకుండా కరుణతో కూడా తీర్పులు ఉంటాయని ధర్మాసనం వెల్లడించింది. కిరుబాకరన్ కేసులో నేరం జరిగింది కామం దృష్టితో కాకుండా ప్రేమతో అన్న అంచనాకు రావడం వల్ల తాము రాజ్యాంగం ద్వారా సంక్రమించిన ప్రత్యేక అధికారాలతో అతడి నేరాన్ని, శిక్షనూ రద్దు చేస్తున్నట్లు ధర్మాసనం ప్రకటించడం గమనార్హమై ఉన్నది. (సైటేషన్: 2025 ఐఎన్ఎస్‌సి 1272, కె.కిరుబాకరన్ ఎదిరి స్టేట్ ఆఫ్ తమిళనాడు, క్రిమినల్ అప్పీల్ నెం.679/2024)

# ఎయిర్ వింగ్ రంగంపై అవగాహన పెంచుకోండి

కురబలకోట జనవరి 24 ప్రభాతవార్త .

మండలం అంగళ్ళుకు సమీపంలో గల మిట్స్ ( మదనపల్లె ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్) డీమ్డ్ టు బీ యూనివర్సిటీ నందు 16 మంది క్యాడెట్స్ తో కూడిన యెన్.సి.సి ఎయిర్ వింగ్ విభాగాన్ని శనివారం వైస్ ఛాన్సలర్ డాక్టర్ సి.యువరాజ్ ప్రారంభించారు. కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ తిరుపతిలోని 11(తి) ఎయిర్ స్క్వాడ్రన్ (టెక్నికల్), యెన్.సి.సి నుండి అధికారిక అనుమతి లభించిందని అన్నారు. ఇంజనీరింగ్ విద్యార్థులకు యెన్సీసీ ఎయిర్ వింగ్ ద్వారా ఎన్నో అవకాశాలు ఉన్నాయని, ఏరోస్పేస్, ఏవియానిక్స్, డ్రోన్‌లు మరియు ఏవియేషన్ టెక్‌లో కెరీర్‌లకు బలమైన పునాది అని అన్నారు. విమాన ప్రాథమిక అంశాలు, ఏరోడైనమిక్స్, నావిగేషన్ మరియు వాతావరణ శాస్త్రం యొక్క ఆచరణాత్మక పై అవగాహన పెంచుకోవడం, మెకానికల్, ఈ.సి.ఈ, ఈఈఈ మరియు సి.ఎస్.ఈ (ఏ.ఐ మరియు డ్రోన్ టెక్) విద్యార్థులకు వాస్తవప్రపంచ ఔచిత్యం లభిస్తుందని ఆయన అన్నారు. సి (డి) సర్టిఫికేట్ హోల్డర్లు కు రక్షణ నియామకంలో బోనస్ మార్కులు మరియు మంచి ప్రాధాన్యత ఉంటుందని, పబ్లిక్ సెక్టార్ అండర్‌టేకింగ్(శిలీగే)లు, ప్రభుత్వ ఉద్యోగాలు మరియు అంతకంటే ఎక్కువ వాటిలో వీరికి ఒక గుర్తింపు ఉంటుందన్నారు. ఈ ఎయిర్ వింగ్ ద్వారా విద్యార్థులకు విమానయానం మరియు ఇండియన్ ఎయిర్ ఫోర్స్‌కు సంబంధించిన ప్రాథమిక శిక్షణ, క్రమశిక్షణ, నాయకత్వ లక్షణాలు, శారీరక దృఢత్వం మరియు దేశసేవ పట్ల అవగాహన పెంపొందించే అవకాశాలు లభిస్తాయని తెలిపారు. కార్యక్రమంలో రిజిస్ట్రార్ డాక్టర్ డి. ప్రదీప్ కుమార్, యెన్.సి.సి ఎయిర్ వింగ్ కేర్ టేకింగ్ ఆఫీసర్ డాక్టర్ చరణ్ కూచీ పాల్గొన్నారు. మిట్స్ ఎయిర్ వింగ్ విభాగానికి ఎంపిక అయిన క్యాడెట్స్‌కు యూనివర్సిటీ ఫౌండర్ మరియు ఛాన్సలర్ డాక్టర్ యెన్.విజయ భాస్కర్ చౌదరి, ప్రో ఛాన్సలర్ యెన్.ద్వారకానాథ్, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కీర్తి నాదెళ్ళ అభినందనలు తెలియజేశారు.



## 25న ఓటర్ల అవగాహన ర్యాలీ

కడప, జనవరి 24 ప్రభాతవార్త.

25న 16వ జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని పురస్కరించుకొని వై.ఎస్.ఆర్. కడప జిల్లా కలెక్టర్ జిల్లా ఎన్నికల అధికారి ఆధ్వర్యంలో, కడప కలెక్టరేట్‌లోని సభాభవనం వద్ద జిల్లా స్థాయిలో కార్యక్రమ నిర్వహణ తో పాటు ఉ. 9.00 గంటలకు జాతీయ ఓటర్ల దినోత్సవం-2026 థీమ్ మరియు లోగో ఆవిష్కరణ కార్యక్రమం జరుగుతుందని, ఈ కార్యక్రమానికి ముందుగా కోటిరెడ్డి సర్కిల్ నుండి కలెక్టరేట్ సభాభవనం వరకు ఓటరు అవగాహన ర్యాలీ నిర్వహించబడుతుందని, ఈ కార్యక్రమము లో ఓటు హక్కు ప్రాముఖ్యత మరియు ప్రజాస్వామ్య భాగస్వామ్యంపై ప్రజల్లో అవగాహన పెంపొందించడమే లక్ష్యంగా కలదని జిల్లా రెవిన్యూ అధికారి విశ్వేశ్వర్ నాయుడు శనివారం ఆ ప్రకటనలో తెలిపారు.

## మోటార్ సైకిల్ ర్యాలీ నిర్వహణ



రాయచోటి టౌన్ జనవరి 24 ప్రభాతవార్త

జాతీయ రోడ్డు భద్రతా మాసం 2026 అవగాహన కార్యక్రమాలలో భాగంగా, రవాణా శాఖ 24న ఉదయం 09.30 గంటలకు పట్టణంలోని శివాలయం జంక్షన్ నుండి బంగ్లా జంక్షన్ వరకు ద్విచక్ర వాహన ర్యాలీని నిర్వహించింది. జిల్లా రవాణా అధికారి కె. ప్రసాద్, రాయచోటి డిఎస్పీ ఎం. కృష్ణ మోహన్ శివాలయం జంక్షన్ వద్ద ద్విచక్ర వాహన ర్యాలీని ప్రారంభించారు మరియు ర్యాలీ రాయచోటి పట్టణంలోని బంగ్లా జంక్షన్ వరకు కొనసాగింది. బి.వెంకట చలపతి, అర్బన్ సిఐ. ఎస్. కుల్లయప్ప, రాయచోటి పట్టణ ట్రాఫిక్ సిఐ. బి. సుబ్బరాయుడు, జె. అనిల్ కుమార్, మోటార్ వెహికల్స్ ఇన్స్పెక్టర్లు ఎం. అజయ్ కుమార్, అసిస్టెంట్ మోటార్ వెహికల్స్ ఇన్స్పెక్టర్, పోలీస్ కానిస్టేబుళ్లు, రవాణా హోంగార్డులు మరియు ఇతర కార్యాలయ సిబ్బంది ఈ ర్యాలీలో పాల్గొన్నారు. ఈ ర్యాలీలో ద్విచక్ర వాహన షోరూమ్ డీలర్లు సిబ్బంది, డ్రైవింగ్ స్కూల్ కరస్పాండెంట్లు సిబ్బంది, పియుసి సెంటర్ ఇన్‌ఛార్జిలు, ఎటిఎస్ సెంటర్ ఇన్‌ఛార్జిలు సిబ్బంది పాల్గొన్నారు. దాదాపు 200 మంది మోటార్ సైకిళ్లు హెల్మెట్‌లు ధరించి, సీటు బెల్టులు ధరించి డ్రైవింగ్ స్కూల్ వాహనాలు, పియుసి వాహనాలు, ఆటో రిక్షాలు, 4 చక్రాల ఎల్‌జివిలు, మీడియం గూడ్స్ వాహనాలు, భారీ వస్తువుల వాహనాలు ఈ ర్యాలీలో పాల్గొన్నారు. బంగ్లా జంక్షన్ వద్ద అన్ని ద్విచక్ర వాహనదారులు సర్కిల్‌గా ఏర్పడి రోడ్డు భద్రత అవగాహన, భద్రతా జాగ్రత్తలు, హెల్మెట్‌ల వాడకం, సీటు బెల్టులు ధరించడం, అతివేగాన్ని నివారించడం, మోటార్ సైకిల్‌పై ముగ్గురు వ్యక్తులు ప్రయాణించడం, ఓవర్‌లోడింగ్, మద్యం సేవించి వాహనాలు నడపడం మరియు ఇతర అన్ని రోడ్డు భద్రతా జాగ్రత్తలను అన్నమయ్య జిల్లా రవాణా అధికారి మరియు రాయచోటి డిప్యూటీ సూపరింటెండెంట్ వివరించారు. పాల్గొన్నవారందరూ రోడ్డు భద్రతా చర్యలతో కూడిన ప్రతిజ్ఞ చేశారు. రోడ్డు భద్రతా కరపత్రాలను అందరికీ పంపిణీ చేశారు.

## ఆడపిల్లల రక్షణకు ప్రతి ఒక్కరు బాధ్యత తీసుకోవాలి



లక్కిరెడ్డిపల్లి జనవరి 24 ప్రభాతవార్త

ఆడపిల్లల రక్షణకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా తీసుకోవాలని ఐసిడిఎస్ సిడిపిఓ జహ్రావి పేర్కొన్నారు శనివారం కస్తూరిబా గాంధీ బాలికల పాఠశాలలో జాతీయ బాలికా దినోత్సవం ఘనంగా నిర్వహించారు బాలికలకు హక్కుల గురించి విద్య పోషకాహారం ఆరోగ్యం లింగ వివక్షత బాల్య వివాహాలపై అవగాహన కల్పించారు ఈ సందర్భంగా అమె మాట్లాడుతూ.. ప్రజల్లో చైతన్యం వస్తేనే ఆడపిల్లల హక్కుల పరిరక్షణ సాధ్యమవుతుందన్నారు. పురుషులతో సమానంగా విస్తృత అవకాశాలు మహిళలకు ఉన్నాయని తెలిపారు. ఆడపిల్లల చదువుతోనే ఆ ఇల్లు అభివృద్ధి చెందుతుందన్నారు. బాల్య వివాహాలు చట్టరీత్యా నేరమన్నారు. మహిళల కోసం ఎన్నో చట్టాలు ఉన్నాయని, వాటిని వినియోగించుకొని ముందుకు వెళ్లాలని సూచించారు. వివిధ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. అంతకుముందు సమితిలో ప్రజలకు అవగాహన కల్పించేందుకు ర్యాలీ చేపట్టారు ఈ కార్యక్రమంలో దాదిబి, హుస్సేన్మ్మ, రూప లక్ష్మి మ్మ ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు

## సుబ్రహ్మణ్య స్వామి వారికి షష్టి పూజలు

సదుం జనవరి 24 ప్రభాత వార్త



సదుంలోని గార్గేయ నది ఒడ్డున వెలసిన శ్రీ వల్లి దేవసేన సమేత సుబ్రమణ్య స్వామి వారి ఆలయంలో శనివారం సుబ్రమణ్య స్వామికి షష్టి సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం ఆలయంలో స్వామివారికి పాలు, పెరుగు, తేనె, చందనం, పసుపు, కొబ్బరి నీళ్లతో అభిషేకించారు. అనంతరం ప్రత్యేక అలంకరణ చేశారు. ఈ సందర్భంగా భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ కమిటీ సభ్యులు కృష్ణారెడ్డి, కమ్మిరెడ్డి, మేస్త్రి రాజన్న, మల్ రెడ్డి,భాస్కర్ రెడ్డి, అబ్బా రెడ్డి, సాకేత్ రెడ్డి, అర్చకులు వెంకటరమణ శర్మ, సాయినాథ్ శర్మ తదితరులు మహిళలు పాల్గొన్నారు.

## ఆడపిల్ల భారం కాదు ఒక వరం



అవగాహన కల్పిస్తున్న దృశ్యం

పీలేరు జనవరి 24 ప్రభాతవార్త:

రాబోవు రోజులు బాగుండా లంటే ఆడ బిడ్డకు అవకాశాలు కల్పించాలని తలుపుల ప్రదాన వైద్యాధికారులు శ్రీ గిరీష ,రాజమ్మ సీడీపీఓ సంయుక్తంగా అన్నారు. శనివారం జాతీయ బాలికల దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రభుత్వ బాలికల రెసిడెన్షియల్ స్కూల్లో పీలేరు బాలికలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీగిరీష బాలికలకు వివరిస్తూ నేటి బాలిక అభివృద్ధికి విద్యా,పోషకాహారం, చట్టపరమైన హక్కులు వైద్య సంరక్షణ ఆవశ్యకతను వివరిస్తూ బాల్య విహాలవల్ల మరియు కుటుంబానికి ,ఇటు సమాజానికి కలిగే అనర్థాలు గూర్చి శ్రీ గిరీష బాలికలకు వివరించారు. చంద్రశేఖర్ వివరిస్తూ వివక్షతలేని జీవితం ప్రతి అడబిడ్డ జన్మహక్కు అని బాగా చదివి లక్ష్య సాధనలో ముందుకెళ్లాలని వివరించారు. సిడిపిఓ రాజమ్మ వివరిస్తూ సమాజానికి కుటుంబానికి బాలిక ఒక ఆనిముత్యమని ఆమె రక్షణ అందరి బాధ్యతని వివరించారు. పారా లీగల్ అడ్వజర్ గట్టప్ప గర్భస్థపిండలింగ నిర్ధారణ పరీక్ష తదుపరి అడ/మగ అడగడం చట్టరీత్యానేరమని వివరించారు. కార్యక్రమంలో డిప్యూటి హెచ్ఇఓ కొండయ్య,శ్రీను ప్రిన్సుపాల్ లోకేశ్వరి,ఐసిడి యస్ పర్యవేక్షణ అధికారులు స్వర్ణ,స్వరూప,అక్కాయమ్మ,సిహెచ్ఓ లావణ్య,ఏయన్యం కృష్ణమ్మ,ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## స్వచ్ఛ ఆంధ్ర, స్వచ్ఛ దివాస్ కార్యక్రమం



రామసముద్రం జనవరి 24 ప్రభాతవార్త

స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివాస్ కార్యక్రమం ప్రతి నెల శనివారం రోజున నిర్వహించాలని ప్రభుత్వ ఆదేశాలు మేరకు శనివారం మండల ఎంపిడిఓ లతీఫ్ ఖాన్ ఆధ్వర్యంలో స్వచ్ఛ ఆంధ్ర, స్వచ్ఛ దివాస్ కార్యక్రమం కేసీ పల్లె గ్రామ పంచాయతీలోని జడ్పీ హైస్కూల్ కేసీ పల్లె గ్రామం లో హెచ్ ఎం వేదవతి నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులు, పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు, సచివాలయసిబ్బంది,అంగన్వాడీ సిబ్బంది, ప్రజలు పారిశుద్ధ కార్మికులు కెసిపల్లె జడ్పీ హైస్కూల్ నుండి ప్రధాన ఉపాధ్యాయులు పాఠశాల నుండి ర్యాలీగా వెళ్లి కేసీపల్లె గ్రామంలో మానవహారం చేసిగ్రామానికి వెళ్లి ప్లాస్టిక్ నిర్మూలన పై ప్రజలకు దుకాణ యజమానులకు అవగాహన కల్పించి పారిశుద్ధ పనులు పరిశీలించారు. పాఠశాల గ్రామం లో శుభ్రం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ లతీఫ్ ఖాన్, హెచ్ ఎం వేదవతి,పంచాయతీ సెక్రటరీ మారప్ప ఎం. వెంకటరమణ(మంత్రి)టిడిపి యువనాయకులు లోకేష్ రెడ్డి, కేసీపల్లె అనిల్ సచివాలయ సిబ్బంది, అంగన్వాడీ సిబ్బంది, ఉపాధ్యాయులు, విద్యార్థులు, ప్రజలు పాల్గొన్నారు.

## ప్రారంభమైన మాఘ మాసం పూజా కార్యక్రమం

గోపవరం. జనవరి 24. ప్రభాతవార్త.



మండలం వల్లేరవారి పల్లె గ్రామంలో వెలసిన స్వయంభు శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం నందు మాఘ మాసం ప్రారంభంతో వైభవంగా హోమం,పలు రకాల నదులు బావుల జలాలతో స్వామి వారికి ప్రత్యేక అభిషేకం నిర్వహించడం జరిగినది, తదుపరి స్వామి అమ్మవారు ప్రత్యేక అలంకరణలో భక్తులకు దర్శనం ఇచ్చారు, తదుపరి అన్నదాన కైంకర్యం నిర్వహించారు అన్నదాన కైంకర్యం నిర్వహించినవారు బద్వేల్ మండలం చెన్నంపల్లి గ్రామానికి చెందిన కూరాకు.రమణయ్య ధర్మపత్ని నాగ మునెమ్మ వీరి కుటుంబ సభ్యులు ఈ కార్యక్రమంలో పలువురు ప్రముఖులు గ్రామ పెద్దలు ప్రజలు పాల్గొన్నారు.

## పరిసరాల పరిశుభ్రతే సామాజిక ఆరోగ్య భద్రత

బద్వేలు, జనవరి 24 ,ప్రభాతవార్త

శ్రీ బిజివేముల వీరారెడ్డి డిగ్రీ కళాశాలలో స్వర్ణాంధ్ర-స్వచ్ఛంధ్ర కార్యక్రమాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని కళాశాల పరిశుభ్రత కార్యక్రమ నోడల్ అధికారి చి. ఈశ్వరయ్య ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డా. కె. వెంకటసుబ్బారెడ్డి మాట్లాడుతూ, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. పరిసరాల అపరిశుభ్రత వల్ల అనేక రకాల వ్యాధులు వ్యాపిస్తున్నాయని, పరిశుభ్రమైన వాతావరణమే ఆరోగ్యకరమైన సమాజానికి పునాది అని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య కార్యకర్త సి.వి. సుబ్బనరసమ్మ, ఆశ కార్యకర్తలు జి. కమారి, పి. సుజాత పాల్గొని కళాశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు మరియు ఉపాధ్యాయేతర సిబ్బందికి వివిధ రకాల ఆరోగ్య పరీక్షలు నిర్వహించి అవసరమైన మందులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు, ఉపాధ్యాయేతర సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేసారు.




## నేటి నుంచి భోగాంజనేయ స్వామి ఉత్సవాలు

నందలూరు , జనవరి 24 ప్రభాతవార్త :

మండలంలోని కుంపిణీపురం భోగాంజనేయస్వామి బ్రహ్మోత్సవాలు ఈ నెల 25 నుంచి ప్రారంభంకానున్నాయి. ఈ సంద ర్భంగా బ్రహ్మోత్సవాలకు అంకురార్పణ చేయను న్నారు. ఈ నేపథ్యంలో ఆంజనేయస్వామి ఆల యాన్ని విద్యుత్ దీపాలతో సుందరంగా అలంకరించారు. ఈ ఉత్సవాలకు కర్ణాటక రాష్ట్రం నుంచే కాక ఇతర జిల్లాల నుంచి భక్తులు రానున్నారు. జాగీర్ దారుల ఆరాధ్య దైవమైన కుంపిణీపురం భోగాంజ నేయస్వామి ఉత్సవాలను వైభవంగా నిర్వ హించేందుకు నిర్వాహకులు అన్ని ఏర్పాట్లు చేశారు.25 వ తేదీ ఆదివారం రథసప్తమి నాడు ఉదయం ఉపనయనం, ఆస్థాన పూజలు, పంచామృతాభిషేకం, స్వామివారికి ఆకుపూజ, 26 వ తేదీ సోమవారం భీష్మాష్టమి నాడు ఉదయం స్వామివారికి ప్రభాత సేవ, పంచామృతా భిషేకం, ఆకు పూజ, మధ్యాహ్నం 12 గంటలకు వృషభాలచే బండలాగుడు పోటీలు, రాత్రి 9 గంటలకు సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా ఆర్కెస్ట్రా కార్యక్రమం, 27వ తేదీ మంగళవారం మూడవరోజు ఉదయం ముగ్గుల పోటీలు, మధ్యాహ్నం కలశపూజ, స్వామివారి రథోత్సవ కార్యక్రమాలను నిర్వహించనున్నారు.

## కంది పంట దిగుబడి పై అవగాహన



మైదుకూరు, జనవరి 24, ప్రభాతవార్త:

కడప జిల్లా ఏరువాక కేంద్రం (డాట్ సెంటర్), కడప సమన్వయకర్త డా. ఎన్. కృష్ణ ప్రియ ఆధ్వర్యంలో కంది పంటపై క్షేత్ర దినోత్సవం నిర్వహించారు. కార్యక్రమంలో చిరు సంచులో భాగంగా ఎల్.ఆర్.జి 454 రకాన్ని ఎల్.ఆర్.జి 52 పాత రకంతో పోల్చి ప్రదర్శించారు.ఫీల్డ్ డే సందర్భంగా రెండు రకాల పంటల పెరుగుదల, దిగుబడి లక్షణాలు, తెగుళ్ల నిరోధకత మరియు రైతులకు అనుకూలత వంటి అంశాలను రైతులకు ప్రత్యక్షంగా వివరించారు. ఎల్.ఆర్.జి 454 రకం మంచి వృద్ధి, అధిక దిగుబడి సామర్థ్యం కలిగి ఉందని ఈ సందర్భంగా తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న రైతులు ఆసక్తిగా పరిశీలించి, తమ అనుభవాలను పంచుకున్నారు. ఇటువంటి ఫీల్డ్ డే కార్యక్రమాలు రైతులకు నూతన వంగడాలపై అవగాహన పెంపొందించడంతో పాటు, ఉత్తమ పంట రకాలను ఎంచుకునేందుకు దోహదపడతాయని డా. ఎన్. కృష్ణ ప్రియ తెలిపారు.

## గడప లోపల కులం.. గడప బయట హిందువులం

తంబళ్లపల్లె జనవరి 24 ప్రభాతవార్త ః

నేడు హిందూ సమాజం గడప లోపల కులం గడప బయట మనందరం హిందువులమని సగర్వంగా చాటి చెప్పాలని తిరుపతి విభాగ ప్రచార మల్లికార్జున ప్రబోధించారు. శనివారం మండల కేంద్రం పాత జూనియర్ కాలేజ్ ప్రాంగణంలో ఆర్ఎస్ఎస్ 100 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా ఆర్ఎస్ఎస్, బిజెపి నాయకులు, హిందూ బంధువులు ఆధ్వర్యంలో హిందూ సమ్మేళన సభ జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ధర్మో రక్షితి రక్షిత సిద్ధాంతాన్ని ప్రతి హిందువు పాటించాలని సూచించారు. 1925లో మహారాష్ట్రకు చెందిన డాక్టర్ కేశవరాం బలిదాం హెగ్డే వాల్ ఆర్ఎస్ఎస్ స్థాపించారని నాటి నుండి హిందూ మత సంస్కృతి సాంప్రదాయాలను స్మరిస్తూ మన సంస్కృతిని కాపాడడానికి కృషి చేసినట్లు చెప్పారు. ప్రతి హిందువు విదేశీ సంస్కృతిని విడనాడి స్వదేశీ సంస్కృతి అవలంబించాలని సూచించారు. నేటి హిందూ సమాజం మేలుకొని మన సంస్కృతి కాపాడి అందరికీ ఆదర్శంగా నిలవాలన్నారు. అనంతరం సభలోని ఆర్ఎస్ఎస్, బిజెపి, హిందూ బంధువులు భారత్ మాతాకీ జై నినాదాలతో హోరెత్తించారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షుడు వెంకటరమణ, అసెంబ్లీ కన్వీనర్ శంకర్ రెడ్డి, మాజీ అధ్యక్షులు రామస్వామి రెడ్డి, భాస్కర్ రెడ్డి, మగ్గాలు లక్ష్మయ్య, యుగంధర్, సుబ్బయ్య, హరినాథ్ రెడ్డి, రాఘవరెడ్డి,ఆర్ఎస్ఎస్ ప్రతినిధులు, హిందూ బంధువులు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## క్రీడ స్ఫూర్తి అవసరం : ఏఎస్పీ



నందలూరు, జనవరి 24 ప్రభాతవార్త:

క్రీడాకారులు క్రీడా స్ఫూర్తిని కలిగి ఉండాలని రాజంపేట ఏఎస్పీ మనోజ్ కుమార్ హెగ్డే సూచించారు. నందలూరు రైల్వే కేంద్రంలో శనివారం సాయంత్రం స్మాషర్స్ గ్రూప్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఓపెన్ టు ఆల్ షటిల్ బ్యాడ్మింటన్ టోర్నమెంట్ ను ఏఎస్పీ మనోజ్ కుమార్ హెగ్డే, విశ్రాంత రైల్వే డాక్టర్ జయ భాస్కరరావు ఎస్సై మల్లికార్జునరెడ్డి ప్రారంభించారు. ఈకార్యక్రమంలో టోర్నమెంట్ ఆర్గనైజర్లు ఎస్సై శ్రీధర్, రవిశంకర్, పీఈకే మూర్తి, అఖిల్, న్యాయవాది మోహన్, దినేష్, సాయి చరణ్, హర్ష, విజయ్, శివారెడ్డి, అరుణ్, క్రీడాకారులు, క్రీడాభిమానులు పాల్గొన్నారు.

## పరిసరాల పరిశుభ్రత ఆరోగ్యానికి శ్రీరామరక్ష



బద్వేల్ అర్బన్ ,జనవరి 24 ,,ప్రభాతవార్త

పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకున్నప్పుడే మనం ఆరోగ్యంగా జీవించగలమని బద్వేల్ నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ రితేష్ కుమార్ రెడ్డి అన్నారు. శనివారం బద్వేల్ మున్సిపాలిటీ పరిధిలోని పోరుమామిళ్ల రోడ్డులో ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఈరోజు స్వచ్ఛ భారత్ కార్యక్రమ నిర్వహించారు ఈ కార్యక్రమానికి నియోజకవర్గం టిడిపి ఇంచార్జ్ రితేష్ కుమార్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఈయనతో పాటు ఆర్డీవో చంద్రమోహన్ ,మున్సిపల్ కమిషనర్ నరసింహారెడ్డి లు మాట్లాడుతూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం మనందరి బాధ్యత అనే ఉద్దేశంతో, ఈ కార్యక్రమంలో భాగంగా పాఠశాల ప్రాంగణాన్ని శుభ్రం చేయడం జరిగింది. అలాగే నాలుగు రోడ్ల కూడలిలో మానవహారం , పబ్లిక్ టాయిలెట్స్ విసిట్ చేయడం జరిగింది అలాగే, ఆర్డీవో కార్యాలయంలో ప్రజల సమస్యలు పలు అంశాలపై ఆర్డిఓ చంద్రమోహన్ తో చర్చించడం జరిగింది, ఆర్టీసీ డిఎం, అర్బన్ సీఐ లింగప్పతో ట్రాఫిక్ సమస్యలపై మాట్లాడడం జరిగింది. ఈ కార్యక్రమంలో, ఎక్సైజ్ సిఐ సీతారామరెడ్డి, బద్వేల్ మున్సిపల్ అధ్యక్షుడు వెంగల్ రెడ్డి , బద్వేల్ మండల పార్టీ అధ్యక్షులు బసిరెడ్డి రవి కుమార్ రెడ్డి , బిగ్ బాస్, జహంగీర్, భాష , కెవి. సుబ్బారావు, జగదీశ్వర్ రెడ్డి, సింగరయ్య, వంకెల శ్రీను మరియు మున్సిపల్ సిబ్బంది పాల్గొని పారిశుద్ధ్య పనులను పరిశీలించారు. ప్రతి ఒక్కరూ తమ వంతుగా పరిసరాల పరిశుభ్రతకు ప్రాధాన్యత ఇచ్చి, ఆరోగ్యకరమైన బద్వేల్ నిర్మాణానికి సహకరించాలని కోరారు.

## స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర

రాజుపాళెం, జనవరి 24, ప్రభాతవార్త:

మండల కేంద్రమైన రాజుపాలెం గ్రామంలో శనివారం స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర దే సందర్భంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు పరిశుభ్రత పైన అవగాహన కార్యక్రమం నిర్వహించడం అయినది. పాఠశాల పరిశుభ్రత, తరగతి గదులు మరుగుదొడ్లను అధికారులు పరిశీలించారు. ఈ కార్యక్రమం ఎంపీడీవో రామనాథరెడ్డి, తాసిల్దార్ మనోహర్ రెడ్డి ల ఆధ్వర్యంలో స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమం నిర్వహించి గ్రామంలో మానవహారం ఏర్పాటుచేసి గ్రామాల్లో పరిశుభ్రత మన బాధ్యత గురించి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారులు ప్రసాద్, రామస్వామి రెడ్డి, ఏఎస్ఐ సిద్దయ్య, డిప్యూటీ ఎంపీడీవో షాకీర్ అలీ ఖాన్, ఆర్ఐ హుస్సేన్‌రెడ్డి ఇతర అధికారులు, అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

